నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
చర్చ తెలంగాణ దిన పత్రిక
ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.
సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 23 సంచిక : 08
మంగళవారం, సెప్టెంబర్ 30, 2025 , పేజీలు - 12 వెల: 2/-

## సరస్వతీ అలంకారంలో
# కనకదుర్గమ్మ
### అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు



**విజయవాడ,సెప్టెంబర్ 29 :** ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం కావడంతో శ్రీ సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దుర్గమ్మ వారి దర్శనానికి సాధారణ భక్తులకు ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. భక్తుల కోసం నిర్మిస్తున్న అన్న ప్రసాద భవనం మరో ఆరు నెలలో మిగతా2లో...

# ఢిల్లీ బిజెపికి కొత్త కార్యాలయం
### - ప్రారంభించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 :** బీజేపీ ఢిల్లీ శ్రేణుల్లో సంబరాలు నెలకొన్నాయి. దీన్ దయాళ్ మార్గ్‌లో కొత్తగా నిర్మించిన ఢిల్లీ బీజేపీ కార్యాలయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు ప్రారంభించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్, పలువురు కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, పార్టీ మిగతా2లో...






## మోగిన స్థానిక ఎన్నికల
# నగారా

- బిసి రిజర్వేషన్ల జీవో విడుదలతో లైన్ క్లియర్
- మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహణ
- తొలుత ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు
- తరవాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కుముదిని

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. బిసి రిజర్వేషన్లపై భారీ కసరత్తు జరిగినా చివరకు 42 శాతం బిసి రిజర్వేషన్లకు జివో విడుదల కావడంతో స్థానిక ఎన్నికలకు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5,749 ఎంపీటీసీ, 656 జడ్పీటీసీ స్థానాలకు, 12,733 గ్రామపంచాయతీలు, 1లక్షా 12వేల288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర మిగతా2లో...

# పైరసీతో నిర్మాతలకు కోట్లల్లో నష్టాలు
### మొదటిసారిగా పైరసీ గ్యాంగ్‌ను పట్టుకున్నాం : సీపీ ఆనంద్



**హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** సినిమాల పైరసీ వల్ల నిర్మాతల కష్టం వృథా అవుతోందని.. ఈ పరిశ్రమ బాగా ప్రభావానికి గురవుతోందని హైదరాబాద్ సీపీసీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. పైరసీపై తెలుగు ఫిలిం చాంబర్ మిగతా2లో...

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు
# పరాభవం తప్పదు

- ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన రేవంత్ సర్కార్
- కాంగ్రెస్ మోసాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రజలు
- ఏ ఎన్నికులు వచ్చినా గెలిచి తీరుతాం : కేటీఆర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరితోపాటు పలువురు వివిధ మిగతా2లో...



## గిన్నిస్ రికార్డు సాధించిన తెలంగాణ బతుకమ్మ

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డు మిగతా2లో...

## స్థానికంలో కాషాయ జెండా ఎగురవేస్తాం : రాంచందర్‌రావు




## నగరంలో పేదలకు రూ.5కే
# అల్పాహారం
### రెండుచోట్ల ప్రారంభించిన మంత్రి పొన్నం



**హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** హైదరాబాద్‌లోని పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ప్రభుత్వం 'ఇందిరా క్యాంటీన్' పథకాన్ని రేవంత్ సర్కార్ ప్రారంభించింది. ఈ పథకం ద్వారా కేవలం ఐదు రూపాయలకే అల్పాహారం, ఐదు రూపాయలకే మధ్యాహ్న భోజనం అందించనున్నారు. మోతీనగర్, మింట్ కాంపౌండ్ ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ మిగతా2లో...



## తన స్టాప్ వచ్చిసింది.. ప్రయాణం కొనసాగుతుంది
### - చివరి రోజు బస్‌లో ప్రయాణం... సజ్జనార్ ఆసక్తికర ట్వీట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ పదవి నుంచి హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా బదిలీ కావడంపై వీసీ సజ్జనార్ భావోద్వేగానికి లోనవుతూ తన 'ఎక్స్' ఖాతాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. తన స్టాప్ వచ్చేసిందని.. బస్సు దిగి కొత్త మార్గం వైపు అడుగులేసే సమయం వచ్చిందని ఆయన పోస్ట్ చేశారు. ప్రయాణాలు ముగుస్తుంటాయని,



## నిండుకుండల్లా తెలంగాణలోని
# ప్రధాన ప్రాజెక్టులు
### శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద ప్రవాహం

**నిజామాబాద్, సెప్టెంబర్ 29 :** తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులైన సింగూరు, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, నాగార్జునసాగర్‌లకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రవాహంతో జలాశయాలు నిండుకుండలా మారాయి. అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టులోకి వరద ప్రవాహం కొనసాగుతోంది. అధికారులు ప్రాజెక్టు 10 గేట్లను మిగతా2లో...

## గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ
# విధ్వంసం

- సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ
- ప్రభుత్వంపై బిఆర్ఎస్ బురద జల్లుతూ విమర్శలు
- మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



మంగళవారం, సెప్టెంబర్ 30, 2025

నిజాల నిగ్గు తేల్చే చర్య తెలుగు దిన పత్రిక



# ఢిల్లీ బిజెపికి కొత్త కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలు ఈ కార్యక్రమలో పాల్గొన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయానికి సమీపంలోనే ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు కాగా, ప్రస్తుతం పండిట్ పంత్ మార్గ్ నుంచి పని చేస్తున్న ఢిల్లీ బేజీపీ కార్యాలయం ఇక నుంచి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ మార్గ్ నుంచి పనిచేయనుంది. ఇప్పటి వరకూ అ÷–దదెకుండటం, తాత్కాలిక కార్యాలయాల్లో పని చేసిన బీజేపీ కార్యాలయానికి ఇప్పుడు సొంత కార్యాలయం రావడం, అదికూడా నవరాత్రి రోజుల్లో ప్రారంభం కావడం పార్టీ శ్రేణుల్లో సంబరాలు నింపింది. బీజేపీ కొత్త కార్యాలయాన్ని 825 చదరుపు మీటర్ల ప్లాట్‌లో 5 అంతస్తులతో నిర్మించారు. వాహనాల పార్కింగ్ కోసం రెండు బేసమెంట్ లెవెల్స్ ఉన్నాయి. ఎకో–ఫ్రెండీ, అధునాతన సౌకర్యాలతో కార్యాలయాన్ని డిజైన్ చేశారు. గ్రౌండ్ ఎలోర్‌లో కాన్ఫరెన్స్ రూమ్, రెసెప్షన్ ఏరియా, కాంటిన్, 300 సీట్ల సామర్థ్యం కలిగిన ఆడిటోరియం ఏర్పాటు చేసారు. రెండో అంతస్తులో పార్టీ సెల్స్, సిబ్బందికి వసతి కల్పించారు. మూడో ఎలోర్ పార్టీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలకు కేటాయించారు. టాప్ ఫ్లోర్‌ను ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్)కు రిజర్వ్ చేశారు. ఢిల్లీ ఎంపీలు, రాష్ట్ర స్థాయి ఇన్‌చార్జి నేతలకు రూములు కేటాయించారు. రూ.2.23 కోట్ల వ్యయంతో కొత్త కార్యాలయ నిర్మాణం జరిగింది.

# సరస్వతీ అలంకారంలో కనకదుర్గమ్మ

(మొదటి పేజీ తరువాయి)

పూర్తవుతుందని చెప్పారు. సోమవారం ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో కొలువు తీరిన శ్రీదుర్గమ్మ వారికి సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవాలయం బయట సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. రూ.25 కోట్లతో 1500 మంది భక్తులు భోజనం చేసే విధంగా అన్న ప్రసాద భవనం నిర్మిస్తున్నామన్నారు. రూ. 27 కోట్లతో 3 నెలల్లో ప్రసాదం తయారీ కేంద్ర పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. అలాగే రూ.5.5 కోట్లతో ప్రధాన ఆలయం వద్ద పూజా మండపానికి సంబంధించిన నిర్మాణ పనులు చేపట్టామని చంద్రబాబు నాయుడు వివరించారు.

# గిన్నిస్ రికార్డు సాధించిన తెలంగాణ బతుకమ్మ

(మొదటి పేజీ తరువాయి)

సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీల నాయకులు ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న వాతావరణం చూస్తే.. గల్లీ ఎన్నికైనా, ఢిల్లీ ఎన్నికైనా బీఆర్ఎస్‌కు అనుకూలమే అన్న పరిస్థితి కనిపిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ప్రజలకు తామిచ్చిన ఎన్నికల హామీలను మర్చిపోయారని కాంగ్రెస్ పార్టీ ఆడుకుంటుందని మండిపడ్డారు. ఆరు 'గ్యారెంటీల' పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదని స్పష్టంచేశారు. సమాజంలోని రైతులు, మహిళలు, ఆటో డ్రైవర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాల వారు అందరికీ హామీలు ఇచ్చి, కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసింది' అని కేటీఆర్ ఆరోపించారు. 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులతో చేసిన గారడీలను గుర్తుచేసేందుకు మేం 'బాకీ కార్డులను' తీసుకువచ్చా మని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తీసుకుపోతే, అదే కాంగ్రెస్ పాలిట బ్రహ్మాస్త్రం అవుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఫ్లైఓవర్ కూడా కట్టలేదని పేర్కొన్నారు. గత 22 నెలలుగా హైదరాబాద్ నగరంలో ఉన్న రోడ్లను కూడా ప్రభుత్వం నిర్వహించ లేకపోతున్నది' అని మండిపడ్డారు. హైదరాబాద్ నగరానికి మన హయాంలో చేసిన అభివృద్ధిని చూసి, మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మనకు ఓటువేసి గెలిపిస్తారన్న నమ్మకం ఉన్నది. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సునామీలా విస్తరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన అభయహస్తం భస్మాసుర హస్తమని తేలిపోయిందని తెలిపారు. ఆ మేరకు ప్రజల నుంచి స్పందన వస్తుంది. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్న స్పష్టమైన ఆలోచన ప్రజల్లో కనిపిస్తున్నది. ఇది రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజల్లో ఉన్నది. కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టి, తిరిగి ప్రజల సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వం రావాలన్న ఆకాంక్ష బలంగా ఉన్నదని స్పష్టమవుతోంది' అని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఎరువుల కోసం లైన్లలో నిలబడి కొట్లాడే పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు గ్రామాల్లో ఆగ్రహావేశాలతో ఉన్నారు. మహిళలకు ఇస్తామని చెప్పిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ చేసిన మోసంపై ఆగ్రహం వ్యక్తమవుతుందని వివరించారు. నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి వృద్ధులను మోసం చేసిందన్నారు. యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యార్థులు, విద్యార్థినులకు స్కూటీలు అని చెప్పి మాటతప్పారా లేదా అని ప్రశ్నించారు?. తెలంగాణలో పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నడు' అని విమర్శించారు.

# స్థానికంలో కాషాయ జెండా ఎగురవేస్తాం : రాంచందర్‌రావు

/హైదరాబాద్, సెప్టెంబర్29: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపా ఠం చెబుతారని బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆలస్యమైనా తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తుందని చెప్పుకొ చ్చారు. ఇప్పటివరకు రాష్ట్రపతి, గవర్నర్‌ల పేరిట కాలయాపన చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రెండేళ్లకే కాంగ్రెస్ మీద ప్రజలకు విరక్తి కలిగిందని విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వం మీద ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురువేస్తామని ధీమా వ్యక్తం చేశారు రాంచందర్ రావు తమ గెలుపునకు స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం కాబోతున్నాయని ఉద్ఘాటించారు. తమకు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు. తాను స్వయంగా ఇప్పటివరకు 23 జిల్లాల్లో యాత్రలు చేశానని తెలిపారు.

# ప్రజలకు కేసీఆర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

/హైదరాబాద్, సెప్టెంబర్29: సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేక ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పూల పండుగను మహిళలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకొని, చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగిసే బతుకమ్మ సాంస్కృతిక సంప్రదాయం తెలంగాణకు ప్రత్యేకమని చెప్పారు. కష్టాలన్నీ తొలగి, ప్రతి ఇల్లూ సుఖసంతోషాలతో నిండేలా, ప్రకృతిమాత బతుకమ్మ దీవెనలు అందించాలని కేసీఆర్ ప్రార్థించారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల కమిషనర్‌రాణి కుముదిని ప్రకటించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని వివరాలు వెల్లడించారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణికుముదిని వివరించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది ఎన్నికల కమిషన్. ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరిపామన్నారు ఎన్నికల అధికారులు. ఇక ఎన్నికల్లో భాగంగా 565 మండలాల్లో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం మూడు దశల్లో జరగనున్నాయి. ఇందులో భాగంగా అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీమొదటి విడత ఎన్నికలు జగనున్నాయి. ఇక అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ రెండో దశ ఎన్నికలు జరగనుండగా.. అక్టోబర్ 31న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 4న రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జగనున్నాయి. ఇక చివరగా నవంబర్ 8న మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. మొత్తంగా రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీనితో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అయితే రాష్ట్రమంతటా ఎన్నికల సందడి మొదలవగా కొన్ని గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోవడం లేదని ఎస్ఈసీ ప్రకటించింది. కరీంనగర్, ములుగు జిల్లాల్లో 14 ఎంపీటీసీ, 27 గ్రామ పంచాయతీలకు 246 గ్రామ వార్డులు ఎన్నికలకు దూరంగా ఉండనున్నాయని స్పష్టం చేశారు. కోర్టు కేసుల కారణంగా ఇక్కడ ఎన్నికల నిర్వహణ సాధ్యం కావడం లేదని, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ స్థానాల్లో ఎన్నికలు జరగబోవని తెలిపారు. ములుగు జిల్లాలోని 25 గ్రామ పంచాయతీలు, కరీంనగర్ జిల్లాలోని 2 పంచాయతీలకు ఎన్నికలు లేవని స్పష్టం చేశారు. **ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు– తొలివిడత...** నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9, స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11, పరిశీలన: అక్టోబర్ 12, నామినేషన్ల ఉపసంహరణ– అక్టోబర్ 15, ఎన్నికల తేదీ– అక్టోబర్ 23, ఓట్ల లెక్కింపు– నవంబర్ 11, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు– రెండో విడత, నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13, స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15, పరిశీలన: అక్టోబర్ 16, నామినేషన్ల ఉపసంహరణ– అక్టోబర్ 19, ఎన్నికల తేదీ– అక్టోబర్ 27, ఓట్ల లెక్కింపు– నవంబర్ 11, గ్రామ పంచాయతీ ఎన్నికలు– తొలి విడత, నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 17, స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 19, పరిశీలన: అక్టోబర్ 20, నామినేషన్ల ఉపసంహరణ– అక్టోబర్ 23, ఎన్నికల తేదీ, ఫలితాలు– అక్టోబర్ 31, గ్రామ పంచాయతీ ఎన్నికలు–రెండో విడత, నామినేషన్ల స్వీకరణ– అక్టోబర్ 21, చివరి తేదీ: అక్టోబర్ 23, పరిశీలన: అక్టోబర్ 24, నామినేషన్ల ఉపసంహరణ– అక్టోబర్ 27, ఎన్నికల తేదీ, ఫలితాలు– నవంబర్ 4, గ్రామ పంచాయతీ ఎన్నికలు–మూడో విడత, నామినేషన్ల స్వీకరణ– అక్టోబర్ 25, చివరి తేదీ: అక్టోబర్ 27, పరిశీలన: అక్టోబర్ 28, నామినేషన్ల ఉపసంహరణ– అక్టోబర్ 31, ఎన్నికల తేదీ, ఫలితాలు– నవంబర్ 8

# నిండుకుండల్లా తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 158 టీఎంసీల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 94,383 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, 96,003 క్యూసెక్కులను బయటకు పంపుతున్నారు. 29.917 టీఎంసీల పూర్తి సామర్థ్యం గల ప్రాజెక్టులో ప్రస్తుతం 18.237 టీఎంసీల నీరు ఉంది. ఇక నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి కూడా భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. 39 గేట్లను ఎత్తివేసి 4,10,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులోకి 3,40,000 క్యూసెక్కుల నీరు వస్తోంది. 1091 అడుగుల పూర్తి స్థాయి నీటి మట్టానికి, ప్రస్తుతం 1083.30 అడుగుల వద్ద ఉంది. 80.5 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి, ప్రస్తుతం 54.623 టీఎంసీల నీటి నిల్వ ఉంది. కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 1,50,244 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. అధికారులు 21 గేట్లను ఎత్తివేసి 1,51,144 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు కాగా, ప్రస్తుతం 1401.22 అడుగుల వద్ద ఉంది. అలాగే, 17.802 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి ప్రస్తుతం 12.736 టీఎంసీల నీటి నిల్వ ఉంది. నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి రికార్డు స్థాయిలో ఇన్ ఎ÷–లో కొనసాగుతోంది. ప్రాజెక్టులోని 26 గేట్లను ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 5,86,379 క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే మొత్తాన్ని బయటకు పంపుతున్నారు. ప్రాజెక్టు నీటిమట్టం 585.50 అడుగులకు చేరింది. భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 44.3 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది.

# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

/హైదరాబాద్, సెప్టెంబర్29: బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించామన్నారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

# పైరసీతో నిర్మాతలకు కోట్లల్లో నష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆఫ్ కామర్స్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పేర్కొన్నారు. నాలుగు నెలలు కష్టపడి దర్యాప్తు చేశామని గుర్తుచేశారు. దేశంలో మొదటి సారి పైరసీ చేస్తున్న ఓ గ్యాంగ్‌ను పట్టుకున్నామని వెల్లడించారు. 2023లో భారత దేశంలోని చిత్ర పరిశ్రమ రూ. 22,400 కోట్లు పైరసీతో నష్టపోయిందని చెప్పుకొచ్చారు సీపీ సీవీ ఆనంద్. 2024లో తెలుగు చిత్ర పరిశ్రమ రూ. 3700 కోట్లు నష్టపోయిందని తెలిపారు. ఈ అంశాలన్నీ దృష్టిలో ఉంచుకుని సమగ్ర దర్యాప్తు చేశామని పేర్కొన్నారు. పైరసీ మూవీస్ వల్ల ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు కూడా ప్రేక్షకులు అలవాటు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఓ వెబ్‌సైట్, టెలిగ్రామ్ ద్వారా పైరసీ మూవీలు స్ట్రీమింగ్ చేస్తున్నారని వివరించారు. సర్వర్స్ హ్యాకింగ్‌తో పాటు క్యామ్ కార్డర్ ద్వారా నిందితులు సినిమాలను పైరసీ చేస్తున్నారని తెలిపారు. బెట్టింగ్ గేమింగ్ యాప్స్ నిర్వాహకులు పైరసీ చేసేవారికి డబ్బులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు సీపీ సీవీ ఆనంద్. బెట్టింగ్ యాప్ నిర్వాహకులు పైరసీ మూవీల ద్వారా వారి యాప్‌లను ప్రచారం చేసుకుంటున్నారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు అందుకున్న వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. తమిళ్ బ్లాస్టర్స్, ఫైవ్ మూవీ రూల్స్, తమిళ్ మూవీ వెబ్‌సైట్ లలో పైరసీ సినిమాలను అందుబాటులో ఉంచుతున్నారు. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన జానా కిరణ్ కుమార్ అత్తాపూర్‌లోని మంత్ర మాల్ థియేటర్‌లో సినిమా కాపీ చేశాడు. ఫిర్యాదు అనంతరం 44 మంది అనుమానితులను విచారించిన తర్వాత అసలు నిందితుడు జానా కిరణ్ కుమార్‌గా తేలింది. చాలా సినిమాలని అత్తాపూర్‌లోని మంత్ర థియేటర్‌లో మొబైల్‌తో రికార్డ్ చేసి సిరిల్ అనే వ్యక్తికి అందచేశారు. నలబై మూవీలు థియేటర్‌లో కాపీ చేశాడు. ప్రతి సినిమాకు 300 నుంచి 400 డాలర్లను బిట్ కాయిన్స్ రూపంలో కిరణ్ కుమార్ తీసుకుంటున్నాడు. అనంతరం క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ ఫ్లాట్ ఫాంని ఉపయోగించి ఇండియన్ కరెన్సీలోకి మార్చుకుంటున్నారు. సినిమా పైరసీ చేయడానికి అనువైన సీటు చూసుకుని.. టికెట్ బుక్ చేసుకుని హై ఎండ్ కెమెరా ఉన్న ఫోన్‌తో రికార్డ్ చేస్తారు. స్క్రీన్ ఆఫ్ ఉన్నా కెమెరాల్లో వీడియో రికార్డ్ చేసే యాప్ ద్వారా అనుమానం రాకుండా ఇదంతా చేస్తున్నారు. అలాగే, బీహార్‌కు చెందిన అర్సలన్ అహ్మద్ కూడా హిందీ భోజ్‌పురి సినిమాలు రికార్డ్ చేసి సిరిల్‌కు పంపుతాడు' అని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

# నగరంలో పేదలకు రూ.5కే అల్పాహారం

(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కూడా పాల్గొన్నారు. ఈ పథకం కింద ఒక్కో అల్పాహారంపై జీహెచ్ఎంసీ రూ. 14, మధ్యాహ్న భోజనంపై రూ. 24.83 భరించనుంది. దీని వల్ల ఒక్కో వ్యక్తిపై నెలకు సుమారు రూ. 3,000 ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అల్పాహారం కోసం 'హరే రామ, హరే కృష్ణ' సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. సాధారణంగా రూ. 19 ఖర్చయ్యే టిఫిన్‌ను కేవలం రూ. 5కే, అలాగే రూ. 30 ఖర్చయ్యే భోజనాన్ని రూ. 5కే అందిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మొదటగా ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా.. గత 10 సంవత్సరాలుగా లేని రేషన్ కార్డులు తమ ప్రభుత్వం అందించిందని, అలాగే

# తన స్టాప్ వచ్చిసింది..ప్రయాణం కొనసాగుతుంది

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణికులు దిగిపోతుంటారని.. కానీ రోడ్డు మాత్రం ఎప్పటికీ అలానే ముందుకు సాగుతుందని సజ్జనార్ ట్వీట్ చేశారు. బస్ పార్క్ చేసి.. సరికొత్త సవాల్ వైపు దూసుకెళ్లాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. టీజీఎస్ఆర్టీసీకి లైఫ్ లైన్ అయిన ఆర్టీసీ డ్రైవర్లకు, కండక్టర్లకు సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థతో, ఉద్యోగులతో ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని ఆర్టీసీ ఎండీ సజ్జనర్ అన్నారు. నాలుగేళ్ల పాటు ఎండీగా పని చేశానని.. ఈ సమయంలో ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఆర్టీసీ ఎండీ నుంచి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బదిలీ అవుతున్న క్రమంలో.. ఆర్టీసీ అధికారులు బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కళా భవన్‌లో వీడ్కోలు సభ నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేశానని సజ్జనర్ అన్నారు. ఉద్యోగులపై దాడులు జరిగినప్పుడు, కఠినంగా వ్యవహరించమని పేర్కొన్నారు. సినీ నటుడు అల్లు అర్జున్ నటించిన ఓ యాడ్‌లో ఆర్టీసీ సంస్థను ప్రతిష్టను

నిజాలు నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
సెప్టెంబర్ 30, 2025



# జే.వి.ఆర్ ఓసిలో ముందస్తు దసరా సంబరాలు

## - హాజరైన ఎమ్మెల్యే దంపతులు



**చర్చ, సత్తుపల్లి:** సత్తుపల్లిలోని సింగరేణి జలగం వెంగళరావు ఉపరితల గని కార్యాలయంలో దేవి నవరాత్రుల వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి సింగరేణి కార్మికులకు, కార్మిక కుటుంబాలకు విందు భోజనం వడ్డించారు. తమ ప్రాణాలను ఫణంగా పెట్టి తమ వృత్తి ధర్మం నిర్వహిస్తున్న కార్మికులకు దుర్గామాత తోడుగా ఉండాలని ఆకాంక్షిస్తూ సింగరేణి యాజమాన్యానికి, కార్మికులకు, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జే.వి.యర్ ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, ఎస్.ఓ.యం బి.రాజేశ్వరరావు, ఎస్.ఓ.ఎం జి.కళ్యాణ్ రామ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ డి. శ్రీనివాసరావు, సంక్షేమ అధికారి కె.దేవదాసు, ఎస్.ఈ ఎం.శ్రీనివాస్, జి.పూర్ణచంద్రరావు, యూనియన్ ప్రతినిధులు జి.నరసింహారావు, ఎస్.సుధాకర్, టి.క్రాంతి, బి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ కార్మికుల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి

## - సీఐటీయూ నాయకులు రాజబాబు డిమాండ్



**చర్చ, సత్తుపల్లి:** హాస్టల్స్‌లో పనిచేస్తున్న కార్మికుల 10 నెలల వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని సీఐటీయూ నాయకులు రావుల రాజబాబు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహాల్లో పని చేస్తున్న డైలీవేజ్ వర్కర్స్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్‌లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలపై సిఐటియు తలపెట్టిన నిరవధిక సమ్మె 19వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా సోమవారం పట్టణంలోని ఎస్టీ హాస్టల్ దగ్గర జరిగిన కార్యక్రమానికి రావుల రాజబాబు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన తెలియజేశారు. అనంతరం సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన హాస్టల్స్ డైలీవేజ్ కార్మికుల సమావేశంలో పాల్గొన్న గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్‌లో గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర కమీషనర్ 2017 సంవత్సరంలో జారీ చేసిన జిఓ 527 ప్రకారం కేటరింగ్ విధానం అమలు చేశారని, దీంతో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఒక్కసారిగా నెలసరి వేతనం రూ.12 వేల నుండి రూ.9200 కు తగ్గించారని ఆరోపించారు. తక్షణమే అట్టి జీఓ ను రద్దు చేసి జిఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, అలాగే గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఆర్థికశాఖ 2021 లో తెచ్చిన జిఓ 64 వల్ల డైలీ వేజ్ వర్కర్స్‌కు నెలకు రూ.4 నుండి రూ.12 వేల రూపాయల వరకు తగ్గుతున్నాయని, తక్షణమే అట్టి జీఓ ను రద్దు చేయాలని లేకుంటే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు 10 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని తక్షణమే విడుదల చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, పని చేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని, వారసత్వ ఉద్యోగ అవకా శాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సుశీల సీతారత్నం, లక్ష్మీదేవి, పార్వతి, సత్యావతి, లక్ష్మి, నాగమణి, ఎల్లమ్మ, పద్మ, జమలమ్మ, సునీత, వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు.

# వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

## - కలెక్టర్ పమేలా సత్పతి





**చర్చ :- కరీంనగర్** ఆధునిక జీవితంలో ఒత్తిడి, ఆందోళన, వ్యాధులు పెరిగాయని.. ప్రతి ఒక్కరూ రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ హృదయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన ఆస్పత్రిలో నగరంలోని రెనె హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఈసీజీ, 2డి ఎకో, స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. గుండె జబ్బుల బారిన పడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నదని. కార్డియాక్ అరెస్టులపై, సీపీఆర్ చేయడంపై అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోజు 40 నిమిషాల పాటు వ్యాయామం లేదా నడక అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గుండె పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుమారు 140 మందికి పరీక్షలు చేసినట్లు వైద్యులు తెలిపారు. శిబిరం ఏర్పాటు చేసినందుకు రెనె హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంవోలు నవీన, సుధాకర్, వైద్యులు ఉదయ్ ఆదిత్య, రెనె హాస్పిటల్ వైద్యులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

## - అధికారుల పాత్ర కీలకం

## - పొరపాట్లకు ఆస్కారం ఇవ్వద్దు



**కలెక్టర్ పమేలా సత్పతి**

రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ లోకల్ బాడీ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి.. అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని ఎన్నికల షెడ్యూల్ వివరాలను ప్రకటించడంతో కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవోలు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ.. రెండు విడతల్లో గ్రామపంచాయతీ (సర్పంచ్ వార్డు సభ్యులు)ఎన్నికలు మొత్తం ఐదు విడతల్లో నిర్వహించనున్నారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై నవంబర్ 11 వరకు పూర్తి కానుందని వివరించారు ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో జిల్లాలో తక్షణం ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారువిధులు సమర్థవంతంగా%ఖీ% నిర్వహించాలి..ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని.. అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించిన శిక్షణ సిబ్బందికి ఇచ్చినట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్ఓ బి. వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, డీపీఓ జగదీష్, జడ్పీ డిప్యూటీ సీఈవో పవన్, కలెక్టరేట్ ఏవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# న్యూజిల్యాండ్ లో ఘనంగా "బతుకమ్మ" వేడుకలు






**చర్చ :- కరీంనగర్** తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిల్యాండ్ ఆధ్వర్యంలో ఈ రోజు ఆక్లాండ్ నగరం లో అంగరంగ వైభవంగా "బంగారు బతుకమ్మ" కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ధూమ్ ధాం వ్యవస్థాపకులు, మాజీ %మీరా% రసమయి బాలకిషన్ గారు, మాజీ %మీజ% కర్నే ప్రభాకర్ గారు అలాగే ప్రముఖ మూవీ సింగర్ "స్వాతి జితేందర్ " గారు పాల్గొని వారి సందేశాన్నిశు భాకాంక్షలు తెలియచెయ్యడమే కాకుండా..,రసమయి గారి తెలంగాణ ఉద్యమ పాటలు., స్వాతి గారి బతుకమ్మ పాటల తో ప్రవాస తెలంగాణ ఆడబిడ్డలు ఆడి పాడి , గౌరమ్మ తల్లి పూజల తో బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించుకొని విజయవంతం చేసుకున్నారు అసోసియేషన్ అధ్యక్షులు కోదూరి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో మొదటి సారి రసమయి గారు న్యూజిలాండ్ రావడం వలన పెద్ద ఎత్తున తెలంగాణ బిడ్డలు వారిని కలుసుకొని ఫోటోలు దిగి సంతోషాన్ని తెలియచేసారు ఈ కార్యక్రమానికి ప్రవాస తెలంగాణ నాయకులు పట్లోళ్ల నరేందర్ రెడ్డి, మేకల ప్రసన్న కుమార్ , రోహిత్ రెడ్డి తమ్మినేని, ధర్మేందర్ అల్లె, జగదీశ్వర్ రెడ్డి పట్లోళ్ల తో పాటు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు విశ్వనాథ బాల, విజేత యాచమనేని, వర్ష పట్లోళ్ల, స్వాతి మేకల, లింగం గుండెల్లి, కావ్యా మాశెట్టి, విశ్వనాథ్ అవిటి,రవి కుమార్ వట్టం, శశికాంత్ గున్నల, రమేష్ మెరుగు, విజయ్ శ్రీరామ్, మధు ఎర్ర, కిరణ్మయి , శైలజ బాలకుల, రమేష్ రెడ్డి రామిండ్ల, హరీష్, శ్రీనివాస్ గాజుల, కిరణ్ కుమార్ కొమ్ముల, సందీప్ నాగుల, ప్రమోద్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## - - రెవెన్యూ శాఖ సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్





**కరీంనగర్ చర్చ పెద్దపల్లి, సెప్టెంబర్-29:-**

భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జే.వి.ఆర్ ఓసిలో ముందస్తు దసరా సంబరాలు

### - హాజరైన ఎమ్మెల్యే దంపతులు





**చర్చ, సత్తుపల్లి:** సత్తుపల్లిలోని సింగరేణి జలగం వెంగళరావు ఉపరితల గని కార్యాలయంలో దేవి నవరాత్రుల వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి సింగరేణి కార్మికులకు, కార్మిక కుటుంబాలకు విందు భోజనం వడ్డించారు. తమ ప్రాణాలను ఫణంగా పెట్టి తమ వృత్తి ధర్మం నిర్వహిస్తున్న కార్మికులకు దుర్గామాత తోడుగా ఉండాలని ఆకాంక్షిస్తూ సింగరేణి యాజమాన్యానికి, కార్మికులకు, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జే.వి.యర్ ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, ఎస్.ఓ.యం బి.రాజేశ్వరరావు, ఎస్.ఓ.ఎం జి.కళ్యాణ్ రామ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ డి. శ్రీనివాసరావు, సంక్షేమ అధికారి కె.దేవదాసు, ఎస్.ఈ ఎం.శ్రీనివాస్, జి.పూర్ణచంద్రరావు, యూనియన్ ప్రతినిధులు జి.నరసింహారావు, ఎస్.సుధాకర్, టి.క్రాంతి, బి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు





**చర్చ, అశ్వారావుపేట:** అశ్వారావుపేటలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో 50వ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు ఒక్కోరోజు ఒక్కో అవతారంతో దర్శనం ఇస్తున్నారు. దేవి నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు దేవాలయంలో ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. సోమవారం అమ్మవారు సరస్వతీ దేవిగా దర్శనమిస్తుండగా, అమ్మవారికి విశేషమైన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సరస్వతి కటాక్షం కోసం వందలాదిమంది చిన్నారులు సరస్వతి పూజల్లో పాల్గొన్నారు. స్థానికులు సాయంత్రం వేళలో బతుకమ్మలు తీసుకువచ్చి దేవాలయంలో ఆటలు ఆడి ఉత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటూ సందడి చేశారు.ం

## వన్యప్రాణి సంచారం గుర్తింపు



**చర్చ, ములుగు:** అటవీ ప్రాంతం నుంచి బయటకు వచ్చిన వన్యజీవి సంచారాన్ని అటవీ శాఖాధికారులు సోమవారం గుర్తించారు. పట్టణ పరిధిలోని లారీ యార్డు సమీపంలో వన్యప్రాణి అడుగులు కన్పించినట్లు స్థానికులు సమాచారం ఇవ్వడంతో అటవీ శాఖాధికారులు సంఘటన స్థలానికి చేరుకుని గుర్తులను సేకరించారు. వాటిని పరిశీలనకు పంపించి, ఏ వన్యప్రాణికి సంబంధించిన అడుగులు అనేది పరిశీలిస్తున్నారు. కాగా అవి హైనా లేదా తోడేలుకు చెందిన అడుగులు అయి ఉండవచ్చునని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## అధ్యక్షులు మాధవ రెడ్డి భద్రత కలిపించాలి

### - తెలంగాణ జాగృతి



**చర్చ :-కరీంనగర్** ఈరోజు తెలంగాణ స్టేట్ రెడ్డి యూత్ ఆర్గనైజేషన్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డిజాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టంగారి మాధవరెడ్డి కి మద్దతుగా రెడ్డి యూత్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోమటిరెడ్డి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది గత కొన్ని రోజులుగా పలువురు బీసీ సంఘ నాయకులు మా రెడ్డి జాగృతి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాధవ రెడ్డి గారిని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియా లైవ్ టీవీ చానల్స్ లో బెదిరింపులకు గురిచేస్తూ నీ మీద అటాక్ చేస్తామని బహిరంగంగానే బెదిరిస్తున్నారు మాధవ రెడ్డి గారికి మా రెడ్డి యూత్ ఆర్గనైజేషన్ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాము మాధవ రెడ్డి గారికి ఏ చిన్న అటాక్ జరిగిన దానికి దానికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ బాధ్యత వహించాల్సి వస్తుంది కావున గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు మాధవ రెడ్డి కి భద్రతను కల్పించి ఇవ్వాలని మరియు పోలీస్ శాఖ డీజీపీ గారు వెంటనే ఇలా బెదిరింపులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే తెలంగాణలో రెడ్డి వర్సెస్ బీసీగా గ్రూపు తగాదాలు ఏర్పడి కులకర్రలకు దారి తీసే అవకాశం ఉంది కావున దయచేసి డిజిపి ముఖ్యమంత్రి వెంటనే స్పందించి మాధవ రెడ్డి కి భద్రతను కలిపి ఇవ్వాలని మా మా తెలంగాణ స్టేట్ రెడ్డి యూత్ ఆర్గనైజేషన్ డిమాండ్ చేస్తున్నాం

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతనంగా గ్రూప్ 1 ఉద్యోగి



**కరీంనగర్ చర్చ పెద్దపల్లి, సెప్టెంబర్ 29** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవల నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి బనావత్ వనజ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బి. వనజకు 504.5 మార్కులు, 38వ ర్యాంక్ రావడంతో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపిక చేయబడి పెద్దపల్లి జిల్లాకు శిక్షణ కోసం కేటాయించడం జరిగింది. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత సోమవారం కలెక్ట్రేట్ ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గా విధులలో చేరారు.

## స్థానిక 'పోరు'కు సిద్ధంకావాలి


**- అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ.**



**చర్చ, అశ్వారావుపేట:** రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన సందర్భంగా నియోజకవర్గంలో స్థానిక పోరుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. సోమవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు, పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్సీసెల్, ఎస్టీసెల్, బీసీసెల్, మైనార్టీసెల్ అధ్యక్షులు, ఇందిరమ్మ ఇళ్లకమిటీ సభ్యులు. సోషల్ మీడియా కోఆర్డినేటర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న పథకాలు, 6 గ్యారెంటీల విషయంలో ప్రభుత్వం తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్క నాయకుడు, ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని కోరారు. జరగబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగురవెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గమ్మకు వందమంది చీర సారే మిటాయిలు సమర్పణ"





**చర్చ:సత్తుపల్లి, సెప్టెంబర్ 29..** వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో దసరా నవరాత్రుల సందర్భంగా దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించారు. సోమవారం సరస్వతిదేవి జన్మ నక్షత్రమైన మూలానక్షత్రం రావడంతో గ్రామంలోని హైందవ మహిళా భక్తులు దుర్గామాతాకి చీర,సారే,స్వీట్స్ సమర్పించారు. అమ్మవారికి విశిష్ట పూజలు చేశారు. హారతి ఇచ్చి లలితా సహస్ర నామాలు పటించారు. పరసా రాంబాబు,రాజు, నడిపల్లి వాసుదేవరావు(చిన్నబుజ్జి), నారాయణరావు, సంజీవరావు,రాంమోహన్ రెడ్డి,కొణిజర్ల రాంబాబు,మాజీ ఎంపీటీసీ మందపాటి వెంకాయమ్మ, భవానీ మాలదారులు,వాసవీ మహిళామణులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం.హరిత



**చర్చ. కరీంనగర్** జిల్లా సమీకృత కార్యాలయానికి రాగా, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్ లో కలెక్టర్ ఎం హరిత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకుముందు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వివాదాస్పద పని తీరుతో అటు హై కోర్టు, ఇటు ప్రభుత్వ పెద్దల అగ్రహానికి గురి కావడంతో వేటు వేసిన విషయం తెలిసిందే.

## స్థానిక' పోరుకు మోగిన నగారా - ఎన్నికల షెడ్యూల్ విడుదల



**చర్చ కరీంనగర్** రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు నరాగా మోగింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇవాళ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. ఇవాళ హైదరాబాద్ లోని ఏసీ గార్డ్స్ నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ, అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5749 ఎంపీటీసీ, 656 జెడ్పీటీసీ స్థానలకు ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు.

# "స్థానిక" సమరానికి బీజేపీ సై

- **ఢిల్లీలోనే కాదు....ఈసారి గల్లీ గల్లీలోనూ కాషాయ జెండా ఎగరేయబోతున్నాం**
- **కరీంనగర్, సిరిసిల్ల జడ్పీ పీఠాలను కైవసం చేసుకుని కొత్త చరిత్రను లిఖిస్తాం**
- **ఐపీఎల్, ఆసియా కప్ భారత్ దే.**
- **రేపు జరగబోయే కేపీఎల్, ఎస్పీఎల్ కప్ కాషాయానిదే పల్లెపల్లెనా కాంగ్రెస్ చేసిన మోసాలను ఎండగడతాం**
- **బీఆర్ఎస్ పాపాలనూ ప్రజల ముందుంచుతాం**
- **పల్లెలకు పైసలిస్తోంది కేంద్రమే**
- **పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ లను గెలిపిస్తే ఊరు వల్లకాడే.**
- **స్థానిక నగారా నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు.**



**చర్చ :- కరీంనగర్ :** స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి బీజేపీ సిద్ధంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. "నాకు రాజకీయ జన్మనిచ్చిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజల కోసం, కాషాయ జెండాను నమ్ముకున్న నా కార్యకర్తలను గెలిపించడం కోసం ఢిల్లీ ఎన్నికల్లోనే కాదు... గల్లీ ఎన్నికల్లోనూ కొట్లాడేందుకు నేను సిద్ధం. స్థానిక సమరంలో ఈసారి బీజేపీ కొత్త చరిత్రను లిఖించబోతోంది. కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలపై కాషాయ జెండా ఎగరేసి తీరుతాం" అని స్పష్టం చేశారు. ఆసియా కప్, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లలో ఇండియా ఘన విజయం సాధించినట్లుగానే రేపు జరగబోయే కరీంనగర్ పల్లె లీగ్ (కేపీఎల్ లీగ్), సిరిసిల్ల పల్లె లీగ్ (ఎస్పీఎల్) స్థానిక పోటీల్లోనూ బీజేపీ అభ్యర్థుల గెలుపు తథ్యమన్నారు. పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి పనిచేస్తున్న నిఖార్సైన బీజేపీ కార్యకర్తలకే ఈసారి ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో టిక్కెట్లు ఇస్తామని ప్రకటించారు. టిక్కెట్లు ఇవ్వడంతోపాటు గెలిపించుకుని కాషాయ కార్యకర్తల నుదుటిన విజయ తిలకం దిద్దుతామని తెలిపారు. ఈరోజు స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఏమన్నారంటే...

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన స్వాగతిస్తున్నాం. నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనా వైఫల్యాలవల్ల స్థానిక సంస్థలు పూర్తిగా నిర్వీర్యమైనయ్. గత బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలకు నిధులివ్వకపోవడమే కాక అభివృద్ధి పేరుతో నాటి సర్పంచులు చేసిన పనులకు కూడా బిల్లులివ్వకుండా వేధించింది. కేంద్రం నుండి వచ్చిన నిధులను సైతం దారి మళ్లించింది. కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే రాష్ట్ర ప్రభుత్వం వద్ద పైసల్లేవంటూ స్థానిక సంస్థలకు నిధులివ్వకుండా ఈ పార్టీ చేతులెత్తేసింది. దేశ చరిత్రలో 22 నెలలుగా పంచాయతీలకు నయాపైసా విడుదల చేయని రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తెలంగాణ మాత్రమే. పంచాయతీ సిబ్బంది జీతాలివ్వడం లేదు. ట్రాక్టర్లకు డీజిల్ పైసలు కూడా ఇయ్యడం లేదు. పంచాయతీల్లో అంతో ఇంతో అభివృద్ధి చెందుతోందంటే ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వమే కారణం. ఏటా క్రమం తప్పకుండా పంచాయతీలకు ఠంచన్ గా నిధులను ఇస్తోంది కేంద్ర ప్రభుత్వమే. జాతీయ ఉపాధి హామీ పథకం మొదలు సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్(సీఆర్ఐఎఫ్), ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన దాకా ఈరోజు గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతో చేస్తున్నవే. స్థానిక సంస్థల పాలక మండళ్ల గడువు ముగిసి రెండేళ్లు కావొస్తున్నా కాంగ్రెస్ పాలకులు ఎన్నికలను నిర్వహించకపోవడంవల్ల రాజ్యాంగం ప్రకారం కేంద్రం నుండి వచ్చే నిధులు కూడా ఆగిపోయాయి. దీనికి ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే కారణం. కేంద్రం నుండి నిధులు ఆగిపోవడంతో మళ్లీ ఎన్నికలు నిర్వహించి ఆ నిధులు తెచ్చుకోవాలనుకుంటున్నారే తప్ప స్థానిక ఎన్నికలు నిర్వహించి గ్రామాలను, మండలాలను అభివృద్ధి చేసుకుందామనే ఆసక్తి కాంగ్రెస్ పాలకులకు లేనే లేదు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ చేసిన మోసాలను ఇంటింటికీ తీసుకెళ్లి ఎండగడతాం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని పల్లెపల్లెకూ వివరిస్తాం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ చేసిన పాపాలను సైతం వివరించి ప్రజల ముందు దోషులుగా నిలబెడతాం. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మాయ మాటలు నమ్మి గెలిపిస్తే ఈసారి ఊరు వల్లకాడు అవుతుందనే వాస్తవాన్ని ప్రజల ముందుంచుతాం. అదే సమయంలో గ్రామ పంచాయతీలకు మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోపాటు ఆ నిధులవల్ల జరిగిన అభివృద్ధిని సైతం ఇంటింటికీ వివరిస్తాం. ఢిల్లీలోనే కాదు....ఈసారి జరగబోయే ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గల్లీ గల్లీలోనూ కాషాయ జెండా ఎగరేస్తాం. అత్యధిక మండల పరిషత్ పీఠాలతోపాటు కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ పీఠాలను సైతం కైవసం చేసి ఈ కొత్త చరిత్రను లిఖించబోతున్నాం. బీజేపీ పక్షాన నిలబడే అభ్యర్థులను ఆశీర్వదించి అక్కున చేర్చుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు విజప్తి చేస్తున్నా. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలకు నేను చెప్పేదొక్కటే. ఈ ఎన్నికల్లో గెలిచే అవకాశమున్న నాయకులకు మాత్రమే టిక్కెట్లు ఇస్తాం. అభ్యర్థుల ఎంపిక కోసం ఇప్పటికే సర్వే టీంలు ఒక దఫా సర్వే పూర్తి చేశాయి. రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో నిన్నటి నుండి సర్వే టీంలు రంగంలోకి దిగాయి. అభ్యర్థుల ఎంపిక విషయంలో పైరవీలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తాం. గెలుపే గీటురాయిగా భావించి టిక్కెట్లు ఇస్తాం. పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేస్తున్న నాయకులు కొన్ని చోట్ల గెలిచే అవకాశం లేకపోయినా, రిజర్వేషన్ల మూలంగా టిక్కెట్లు రాకపోయినా నిరాశ చెందవద్దు. వారికి పార్టీలో, ఇతరత్రా పదవుల్లో సముచిత స్థానం కల్పించి గౌరవిస్తాం. అంతిమంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి అత్యధిక స్థానాలు సాధించి కాషాయ జెండా సత్తాను చాటాలని కోరుతున్నా

# కులరహిత సమాజం కోసం పోరాడుదాం

**-సీపీఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము**






**చర్చ, దమ్మపేట:** సమాజం రాకెట్ యుగంలోకి వెళ్లినా దేశంలో ఇంకా కులం పీడన, దాని ఆనవాళ్లు కొనసాగడం సిగ్గుచేటు అని, మహాత్మ జ్యోతారావు పూలే సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో కుల రహిత సమాజం కోసం పోరాడుదామని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము అన్నారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ దమ్మపేట మండల కమిటీ కమిటీ ఆధ్వర్యంలో జగ్గారం, గండుగలపల్లి గ్రామలలో జరిగిన సదస్సులలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉన్నత కులాలుగా చెప్పుకుంటున్న వారు తమ పేర్ల వెనకాల తోకలు తగిలించుకుంటే, కుల పీడితులు సైతం కులం తోకల్ని తగిలించుకోవడం కులం పోకుండా చేయడమేనన్నారు. ప్రభుత్వాలు కూడా ఓట్ల కోసం కుల రాజకీయాలకు పూనుకుంటుదని ఎద్దేవా చేశారు. రాజకీయ, కుల ఉచ్చులో పేదలు, శ్రమజీవులు పడకూడదని, బిజెపి అగ్రవర్ణాల పక్షాన నిలబడి మనువాదంను అమలు చేయడానికి పూనుకొంటుందని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న కుల ఉన్మాదంకు వ్యతిరేకంగా పోరాడవల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. కుల రక్కసి కోరల నుండి దేశ ప్రజలు విముక్తి చెందాలంటే జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక సమాజ్ కుల నిర్మూలనకై పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ జిల్లా నాయకురాలు తొడం దుర్గమ్మ, మండల కార్యదర్శి కుర్సం ముత్యాలరావు, మండల నాయకులు వగ్గేల ప్రసాద్, కిసరి వెంకటేష్, బండి ఆదినారాయణ, వంక మోహన్ రావు, సోయం మురళి, కొరస ప్రభుదాస్, నేరెళ్ల లక్ష్మయ్య, ఇంటికి ఈదమ్మ, మడివి పద్మ, నాగమ్మ, ఇంటికి రాజులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక,కంకర అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలి

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**
కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక,కంకర,మట్టి అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇసుక,గ్రావెల్,కంకరకు అనుమతులు లేకున్నా కాంట్రాక్టర్లు ప్రభుత్వ పనులలో అక్రమ పద్ధతిలో,దొడ్డిదారిన రవాణా చేసుకుంటూ పనులు చేస్తున్నారని ఆరోపించారు. స్టాక్ పాయింట్లు ఏర్పాట్లు చేసుకొని మరి ఇసుక,కంకర దందా చేస్తున్న మమ్ముళ్ళ మత్తుకు అలవాటు పడిన కొంతమంది మైనింగ్,ఫారెస్ట్,రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. పిర్యాదులు వచ్చినప్పుడు నాలుగు రోజులు హడావుడి చేయడం తర్వాత అటువైపున కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అదేవిదంగా నియోజకవర్గంలో ఎవరు ఎన్నికల్లో గెలిచిన ఇసుక ర్యాంప్ లు నడవకుండా ఉద్దేశపూర్వకంగా కుట్రలు చేసి లక్షల రూపాయలు నెలవారీ మమ్ముళ్ళు వసూలు చేసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి పడేలా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమ ఇసుక,కంకర,గ్రావెల్ తవ్వకాల్లో లక్షల రూపాయలు చేతులు మారుతున్న వైనంపై,పరోక్షంగా సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణం నియోజకవర్గ పరిధిలో ఇసుక రీచ్ ల సర్వే నిర్వహించి ఇసుక ర్యాంప్ లు తెలరవాలని అదేవిధంగా గ్రావెల్ క్వారీలకు అనుమతులు మంజూరు చెయ్యాలని మరియు బిల్లు తో కూడిన కంకర అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటు చెయ్యాలని కోరినారు లేనియెడల జేబీపీ తరుపున పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మురళి,సోనూ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ లో ఘనంగా ఆయుధపూజ

**- దేవీ నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన ఆయుధ పూజలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**









**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం** హేమచంద్రాపురం లోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సోమవారం దసరా నవరాత్రుల సందర్భంగా ఆయుధ పూజను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్ , సీఐలు,ఆర్ఐలు ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. ఆయుధ పూజ అనంతరం వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడంలో భాగంగా సోమవారం ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారం. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులు , సిబ్బందికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులు , సిబ్బందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సింగరేణిలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఐఎన్టీయూసీనాయకులు!**





**చర్చ: సత్తుపల్లి/ సెప్టెంబర్29**
సత్తుపల్లి పట్టణంలోని జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ , మేనేజర్ రాజేశ్వరరావుల ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐఎన్టీయూసీ బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ ప్రత్యేక పూజలలో పాల్గొని జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ శ్రీ దుర్గా దేవి అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.దేవీ నవరాత్రి ఉత్సవాలలో క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో నవరాత్రులలో తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి , దసరా సంబరాలు చేసుకోవాలని తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ సింగరేణి ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యులపై ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు , ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె. వి.ఆర్ - సి.హెచ్.పి ) , ఓల్డ్ సి.హెచ్.పి ఇంచార్జ్ చంద్రమౌళి , మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ కాజా , చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , ఐవీ రెడ్డి , సురేష్ , రఘువీర్ , నరేందర్ , ఓం సాయి , రమేష్ , అశోక్ , బాలు , తిరుమల రావు , పొట్టి కిరణ్ , రామచందర్ , సందీప్ , హరికుమార్ , శ్రీధర్ , రవిశంకర్ , షడక్ బాబు , ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చెయ్యాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం అమలులో భాగంగా జిల్లా పంచాయతీల సమగ్రాభివృద్ధి కోసం విలేజ్ యాక్షన్ ప్లాన్ ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు.సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా ఆది కర్మయోగి కార్యక్రమం క్రింద ఉన్న 130 గ్రామ పంచాయతీలలో విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయడం అత్యవసరమని స్పష్టంచేశారు. గ్రామాల అభివృద్ధి కోసం బోర్వెల్ మరమ్మతులు, కొత్త బోర్వెల్‌లు, రోడ్లు, వాటర్ ట్యాంకులు, విద్యుత్ సదుపాయాలు, వ్యవసాయ ఆధునికీకరణ, డ్రోన్ల వినియోగం, ట్రాక్టర్లు, వాటర్ సెట్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, విద్యార్థుల కోసం డైనింగ్ హాల్స్, వైద్య సౌకర్యాలు, గ్రామాలలో పంట విస్తీర్ణం వివరాలు వంటి అంశాలను చేర్చి నివేదికలు సమర్పించాలని సూచించారు.సెప్టెంబర్ 30వ తేదీలోగా అన్ని గ్రామ పంచాయతీలలో ఆదిశేవా కేంద్రాలను ప్రారంభించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం విలేజ్ యాక్షన్ ప్లాన్ ను ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియను ఐటీడీఏ పీవో రాహుల్ పర్యవేక్షించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.అక్టోబర్ 2న ఆది కర్మయోగి అభియాన్ అమలవుతున్న అన్ని 130 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించాలనీ, ఆ గ్రామసభలలో ప్రజల అవసరాలు, అభివృద్ధి సూచనలు, కార్యాచరణలపై చర్చించి వాటిని ప్రణాళికల్లో ప్రతిబింబింపజేయాలని తెలిపారు.గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం సంబంధిత శాఖలు పరస్పర సమన్వయం కలిగి, ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా, సమయపాలనతో కార్యక్రమాలను అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# రుద్రంపూర్లో ఏటీసీ ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**వృత్తివిద్యను అభ్యసించే విద్యార్థులు కేవలం సర్టిఫికెట్లకోసం కాకుండా వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.చుంచుపల్లి మండలం రుద్రంపూర్ ఏరియా 4 ఇంక్లైన్లో ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక కేంద్రం (ఏటీసీ)ని ఆయన సోమవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాల పెంపుకు ఏటీసీలు దోహదం చేస్తాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల యువతకు ఉపాధి అవకాశాలు మరింత విస్తరించనున్నాయని పేర్కొన్నారు.ఐటీఐలను ఏటీసీలుగా మార్చే ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఎమ్మెల్యే కూనంనేని అభినందించారు. ఇది నైపుణ్య శిక్షణ విస్తరణలో ఒక కీలక అడుగని, ఈ కేంద్రాల ద్వారా యువతకు పారదర్శకమైన శిక్షణ అందించడం ద్వారా రాష్ట్రం టెక్నాలజీ హబ్‌గా ఎదగగలదని విశ్వాసం వ్యక్తం చేశారు.యువకులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, నాయకులు తోట రాజు, ప్రిన్సిపాల్ గౌనెల రమేష్, సిబ్బంది, అధికారులు శోభన్ బాబు, బి. రాము, నర్మద తదితరులు పాల్గొన్నారు.

# ఐశ్వర్య లక్ష్మి అలంకరణలో 'శ్రీ లక్ష్మి తాయారు' అమ్మవారు



**చర్చ, భద్రాచలం:** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం లో శ్రీ లక్ష్మి తాయారు అమ్మవారు శరన్నవరాత్రి మహోత్సవాలలో సోమవారం ఐశ్వర్య లక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఐశ్వర్య లక్ష్మి అమ్మవారిని సరస్వతి లేదా విద్య లక్ష్మి అని కూడా అంటారని ఆలయ అర్చకులు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుండి అమ్మవారికి మహిళ భక్తులు కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందచేశారు . ఐశ్వర్య లక్ష్మి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుంటే విద్య బుద్ధులు కలుగుతాయని ఆలయ అర్చకులు చెప్పారు.

# పోయి రా బతుకమ్మా. పోయి రావమ్మా

**- జిల్లాలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు**





**కరీంనగర్ జిల్లా :** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ఊటూర్ లో వివిధ గ్రామాలలోగ్రామాలలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. తొమ్మిదవ రోజైన ఆశ్వీయుజ అష్టమి(దుర్గాష్టమి)వేళ సోమవారం నాడు గుమ్మడి ఆకులను తంబాలంలో పరిచి తంగేడు, గునుగు, గడ్డి, కట్లపూలు, బంతి చామంతి, మందార, తదితర పూలతో తొమ్మిది ఎత్తుల్లో(దొంతరల్లో) బతుకమ్మను పేర్చారు. పెద్ద బతుకమ్మకు తోడు చిన్న బతుకమ్మ పేర్చి చిన్న బతుకమ్మపై గుమ్మడి పువ్వులోని అండాశయాన్ని గౌరమ్మగా పెట్టారు. దీని పక్కనే తమలపాకులలో పసుపుతో చేసిన గౌరమ్మను ఉంచి పూజలు చేశారు. మలీద ముద్దలు(లడ్డూలు), ఐదు రకాల సద్దులను బతుకమ్మకు నివేదించారు. అనంతరం బతుకమ్మలను ఆయా గ్రామాల కూడళ్లలో పెట్టి చుట్టూ తిరుగుతూ చప్పట్లు లయబద్ధంగా కొడుతూ ఆది సందడి చేశారు.అనంతరం బతుకమ్మలను గ్రామాలలోని చెరువు వద్దకు తీసుకెళ్లి అక్కడ ఆడిన అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేశారు. నిమజ్జనం చేసే ముందు బతుకమ్మలపై పసుపు గౌరమ్మను తీసుకుని మహిళలు ఒకరికి ఒక్కరు వాయినం అందించుకున్నారు. తమ వెంట తెచ్చుకున్న మలీద ముద్దలతో పాటు పెరుగన్నం సద్ది, చింతపండు పులిహోర సద్ది, నిమ్మకాయల పులిహోర సద్ది, కొబ్బరి తురుము సద్ది, నువ్వుల పొడి కలిపిన సద్ది అయిదు రకాల సద్దులను పంచుకుని ఆరగించారు. తిరిగి పాటలు పాడుతూ ఇళ్లకు చేరుకున్నారు.

# రాధమ్మ మృతికి సిపిఐ నేతల నివాళి




**చర్చ, ఖమ్మం :**సిపిఐ సీనియర్ నాయకురాలు పరుచూరి రాధమ్మ (82) మృతి పట్ల సీపీఐ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. సిపిఐ ఖమ్మంలోని ఆమె స్వగృహంలో రాధమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాధమ్మకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. 1977లో ఇప్పటి రఘునాథపాలెం మండలంలోని వి.వెంకటాయపాలెం గ్రామంలో పరుచూరి ఆదినారాయణ, పరుచూరి లక్ష్మి నారాయణ అనే సోదరులను రాజకీయ ప్రత్యర్థులు హతమార్చగా, వారిలో ఒకరైన పరుచూరి లక్ష్మి నారాయణ సతీమణి రాధమ్మ దశాబ్ద కాలానికి పైగా హైదరాబాద్‌లోని సిఆర్ ఫౌండేషన్లో తమ శేష జీవితాన్ని గడిపారు. కొద్ది రోజుల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో ఖమ్మం తీసుకు వచ్చారు రాధమ్మ తన జీవిత కాలం కమ్యూనిస్టు పార్టీ పురోభివృద్ధికి కృషి చేశారని నాయకులు కీర్తించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, పరుచూరి లక్ష్మి నారాయణ సోదరులు పరుచూరి సూర్యనారాయణ, కుమారుడు పరుచూరి రాధాకృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.కె. జానిమియా, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, ప్రముఖ వైద్యులు పరుచూరి వెంకటేశ్వరరావు, సిపిఐ రఘునాథపాలెం మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, సొసైటీ ఉపాధ్యక్షులు రావెళ్ల శ్రీనివాసరావు, రావెళ్ల సురేష్, వాసు తదితరులు నివాళులర్పించారు.

# రుద్రంపూర్లో ఏటీసీ ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**
వృత్తివిద్యను అభ్యసించే విద్యార్థులు కేవలం సర్టిఫికెట్లకోసం కాకుండా వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.చుంచుపల్లి మండలం రుద్రంపూర్ ఏరియా 4 ఇంక్లైన్లో ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక కేంద్రం (ఏటీసీ)ని ఆయన సోమవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాల పెంపుకు ఏటీసీలు దోహదం చేస్తాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల యువతకు ఉపాధి అవకాశాలు మరింత విస్తరించనున్నాయని పేర్కొన్నారు.ఐటీఐలను ఏటీసీలుగా మార్చే ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఎమ్మెల్యే కూనంనేని అభినందించారు. ఇది నైపుణ్య శిక్షణ విస్తరణలో ఒక కీలక అడుగని, ఈ కేంద్రాల ద్వారా యువతకు పారదర్శకమైన శిక్షణ అందించడం ద్వారా రాష్ట్రం టెక్నాలజీ హబ్‌గా ఎదగగలదని విశ్వాసం వ్యక్తం చేశారు.యువకులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, నాయకులు తోట రాజు, ప్రిన్సిపాల్ గౌనెల రమేష్, సిబ్బంది, అధికారులు శోభన్ బాబు, బి. రాము, నర్మద తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐలో భారీ చేరికలు

**- కూనంనేని సమక్షంలో 220కుటుంబాలు సిపిఐలో చేరిక**
**- సేవల ఫలితంగానే సిపిఐని ఆదరిస్తున్న నియోజకవర్గ ప్రజలు**
**- నియోజకవర్గంలో సిపిఐకి తిరుగులేదు**
**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :**
సుజాతనగర్ మండల సర్వారం, చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండా, పాల్వంచ మండలం దండెలబోర గ్రామాలకు చెందిన 220 కుటుంబాలు ఆదివారం రాత్రి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో ఆదివారం రాత్రి సిపిఐ జిల్లా కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో సిపిఐలో చేరారు. వీరికి ఎర్రకండువా కప్పి పార్టీలోనిఆహ్వానించారు, పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ప్రజల కష్టాలు గుర్తించి వారి సమస్యల పరిష్కారంకోసం కృషి చేసే మం ఎర్ర కడానిని పేర్కొన్నారు. గడిచిన ఇరవై నెలల కాలంలో ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారంకోసం అనునిత్యం క్రమిస్తున్నాని, పరకాల అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో సిపిఐకి తిరుగులేదని, ప్రజలకు అందిస్తున్న సేవలింగా ప్రజ సిపిఐని ఆదరిస్తున్నారని అన్నారు. నూతనంగా పార్టీలో చేరుతున్న వారు ప్రజాసేవలను విస్తరించడం ద్వారా పార్టీని మరింత అభివృద్ధి చేయాలని, వచ్చే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, నాయకులు రాంచందర్, బానోతు గోవిందు, మన్నెం వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఆడిన మంత్రి పొంగులేటి




**చర్చ, కూసుమంచి:**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం పాలేరు నియోజకవర్గంలో మంత్రి పర్యటించారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి మహిళలతో కలిసి బతుకమ్మ సరదాగా బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ప్రజలకు సద్దుల బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉటూర్ లో సద్దుల బతుకమ్మ వేడుకలు




**కరీంనగర్ జిల్లా** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ఉటూర్ స్కూల్ గ్రాండ్ లో చివరిదైన తొమ్మిదో రోజును సద్దుల బతుకమ్మల వేడుకలను ఘనంగా నిర్వహించారు . మహిళందరూ తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చుకుని వచ్చారు . గౌరమ్మకు నువ్వులు , పెసర్లు , వేరుశెనగలు , బియ్యంతో చేసిన సత్తుపిండి , పెరుగన్నం , పులిహోరని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు .మహిళలు , చిన్నారులు భక్తిశ్రద్ధలతో తెలంగాణ సాంప్రదాయాలతో కోలాట నృత్యాలతో బతుకమ్మ ఆటలు ఆడారు . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో మహిళలు , చిన్నారులు మరియు కాలనీ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బతుకమ్మ సంబరాలలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.





**చర్చ.. హైదరాబాద్ ప్రతినిధి**ఖైరతాబాద్ నియోజకవర్గం, బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 2లో బిజెపి ఆధ్వర్యంలో జరిగిన "బతుకమ్మ సంబరాలకు" ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు మాట్లాడిన ముఖ్యంశాలులిబతుకమ్మ పండుగలో పాల్గొన్న మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు బతుకమ్మ మహిళల పండగ మహిళలకు చాలా ప్రత్యేకమైనది అమ్మవారిని గృహాన్ని పూలతో అలంకరించి దేవుడికి పూజలు చేస్తాం ఏ శుభకార్యమైన పూలతో చేస్తాం దేవుడిని పూజించే పూలనే పూజించేటువంటి పండగ బతుకమ్మ పండుగ చాలా ప్రత్యేకమైనది తెలంగాణలో ఇదొక ప్రత్యేకమైన పండుగ దేశంలో ఎక్కడ ఇలాంటి పండగ లేదు ఈ ప్రత్యేకమైన పండుగ చూసేందుకు అనేక రాష్ట్రాలు దేశాలను ప్రజలు వస్తారు ప్రపంచవ్యాప్తంగా ఉన్నా తెలంగాణ మహిళలు ఈ పండుగను ఎంతో గొప్పగా వైభవంగా జరుపుకుంటారు తొమ్మిది రోజులపాటు నవరాత్రుల్లో భాగంగా ఈ బతుకమ్మ ఉత్సవాలు జరుపుకొని సద్దుల బతుకమ్మతో ముగించుకుంటారు

ఇలాంటి పండుగల నేపథ్యంలో మోడీ గారు మహిళల్ని దృష్టిలో ఉంచుకొని జీఎస్టీ లో అనేక సవరణలు తీసుకొచ్చారు 365 వస్తువుల మీద జీఎస్టీ పన్నులు తగ్గించారు ప్రపరంలో ఒకేసారి పెద్ద ఎత్తున పన్నులు తగ్గించిన చరిత్ర మోదీ ది ప్రపంచవ్యాప్తంగా అన్ని వస్తువుల ధరలు పెరుగుతున్నాయి కానీ దేశంలో మధ్యతరగతి ప్రజల్ని మహిళల్ని దృష్టిలో ఉంచుకొని మోడీ గారు తగ్గించడం జరిగింది మోదీ ప్రభుత్వం మహిళల పక్షపాతి అధికారంలోకి రాగానే టాయిలెట్లు నిర్మాణం చేశారు వంట గ్యాస్, ఆయుష్మాన్ భారత్ ఉచిత బియ్యం పంపిణీ లాంటి అనేక కార్యక్రమాలు పేద వర్గాల దృష్టిలో ఉంచుకొని ఈ పథకాలను తీసుకొచ్చారు పొదుపు సంఘాలను ప్రోత్సహిస్తూ వారికి రుణాలు అందిస్తున్నారు

# మోడల్ మార్కెట్ తక్షణమే పూర్తి చేయాలి

**- సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి విక్రమ్**





**చర్చ, ఖమ్మం:**ఖమ్మం పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న మోడల్ మార్కెట్‌ను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ డిమాండ్ చేశారు. సోమవారం కార్మిక, కర్షక, వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో మార్కెట్ సెక్రటరీ, ఛైర్మన్‌లకు ఈ విషయమై వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ మోడల్ మార్కెట్‌గా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొచ్చారని, 18 నెలల్లో రెండు విడతలుగా ఆధునీకరణ పూర్తి చేస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఇప్పటివరకు మార్కెట్లో ఒక్క షెడ్డు కూడా నిర్మాణం కాకపోవడంతో మార్కెట్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీజన్ అతి దగ్గరలో ఉన్నందున పనులు పూర్తి కాకపోవటంతో రైతులు, వ్యాపారస్తులు, కార్మికులు పడుతున్న కష్టాలను దృష్టిలో పెట్టుకుని పనులు తొందరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు వజినేపల్లి శ్రీను ఎర్రగోపి, ఎల్లంపల్లి వెంకట్రావు, త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీను, నాయకులు పత్తిపాక నాగ సులోచన, ఎస్.కె ఇమామ్, ఎస్ కే సైదులు, ఎర్ర రంజిత్, వ్యాపార వర్గాల నాయకులు బండారు వీరబాబు, రమణారెడ్డి ఎస్.సుధీర్, మేడ బోయిన లింగయ్య, పగడాల మోహన్ రావు, రావుల శ్రీను, బండి నవీన్, మెటికల ఈశ్వర్, సురేష్, పోతురాజు జార్జి, బండ్లమూడి వెంకటేశ్వరరావు, కార్మిక సంఘ నాయకులు మద్దిసత్యం, హెచ్ పీరయ్య, ఎర్ర మల్లిఖార్జున్, రమేష్ , వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

# నిత్య స్మరణీయుడు జాషువా

**- ప్రముఖ సాహితీవేత్త గన్నమరాజు గిరిజా మనోహరరాజు**
**- ఆచార్య బన్న ఐలయ్యకు 'మనకాలపు జాషువా'**
**- సాహిత్య పురస్కారం ప్రదానం**







**ఖమ్మం , సెప్టెంబర్ 29:** తెలుగు సాహిత్యంలో నిత్య స్మరణీయుడు మహాకవి గుర్రం జాషువానిలుస్తాడని ప్రముఖ సాహితీవేత్త గన్నమరాజు గిరిజా మనోహరరాజు అన్నారు. ఆదివారం మహాకవి గుర్రం జాషువా 130వ జయంతి సందర్భంగా జాషువా సాహిత్య వేదిక ఖమ్మం అధ్యక్షులు ప్రముఖ కవి విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రముఖ కవి విమర్శకులు పరిశోధకులు కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ విశ్రాంత ఆచార్యులు బన్న అయిలయ్య కు మన కాలపు జాషువా అవార్డు ను అందజేశారు. ఖమ్మంలోని జెడ్పీ కార్యాలయంలో ఆదివారం రాత్రి జరిగిన ఈ సభలో గిరిజా మనోహరరాజు మాట్లాడుతూ జాషువా జీవితానికి అయిలయ్య జీవితానికి దగ్గర పోలికలు ఉన్నాయన్నారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో నలభై ఏళ్లుగా కవిగా పరిశోధకుడిగా, పరిశోధనా మార్గదర్శిగా అనేక లోతైన పరిశోధనలు చేయించారని తెలిపారు. అనంతరం అవార్డుని అందజేశారు ఈ సందర్భంగా అయిలయ్య ప్రతిస్పందన గా మాట్లాడుతూ ఖమ్మం లో జాషువా అవార్డు తీసుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. సాహిత్యానికి నిత్య కేంద్రంగా ఉంటూ రెండు రాష్ట్రాల్లో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు .కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఇల్లందు, తొర్రూరు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.వై.చిన అప్పయ్య, డా.బి.రాములు, గౌరవ అతిథులుగా కొత్తపల్లి గురుప్రసాద్, పంజాల అయిలయ్య, కిన్నెర వెంకటేశ్వర్లు, పురిమళ్ల సునంద డా.బాలు నిర్మల, జాషువా సాహిత్య వేదిక కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మం కవులు కళాకారులు సాహిత్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడతలోనే పాలేరులో 'పోరు'

**- కాంగ్రెస్ ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు**
**- అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతకు మండలాల వారీగా కమిటీలు**
**- గ్రామాలన్నింటికి చేరిన సంక్షేమ పథకాలు అభ్యర్థులకు బలమవుతాయి**
**- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి**




**చర్చ, కూసుమంచి:** స్థానిక ఎన్నికల మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయని, ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచిలో సోమవారం పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా పార్టీ పరిస్థితులను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైందని చెప్పారు. ఆ జాబితా ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని, ఇప్పటికే రిజర్వేషన్ జాబితా వెలువడిందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేయగా, అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుందని, ఆ తీర్పును స్వాగతిస్తూ కోర్టు తీర్పునకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని మంత్రి గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు. ఈ పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయని అన్నారు. గ్రామాల్లో విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించి ఐక్యతతో ముందుకు సాగాలని కార్యకర్తలకు సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికి తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఒకే గ్రామం నుండి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు, పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని వివరించారు. రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని మంత్రి పొంగులేటి సున్నితంగా హెచ్చరించారు

# ఎంపీ రఘురాం రెడ్డికి ఘన స్వాగతం







**చర్చ, పాల్వంచ:** ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు పాల్వంచకు వచ్చిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ ఛైర్మెన్ కొత్వాల శ్రీనివాస రావు నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఘన స్వాగతం పలికారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో వందలాది మంది కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఎదురేగి స్వాగతం పలికి, శాలువా బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, జాలె జానకి రెడ్డి, బద్ది కిషోర్, వై.వెంకటేశ్వర రావు, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, ఉండేటి శాంతి వర్ధన్, ఎస్ కె చాంద్ పాషా, డిష్ నాగేశ్వర రావు, ఎర్రంశెట్టి మధు, వాసుమల్ల సుందర్ రావు, పాకలపాటి రోశయ్య చౌదరి, షేక్ భాషా, ధర్మ సోత్ ఉపేందర్ నాయక్, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, శ్రీలతా రెడ్డి, బండి నాగరాజు, బోగిని సందీప్, వాసుమల్ల సోమయ్య, బొందిలి రాంబాబు, కాపా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బాంబు బ్లాస్టింగ్ బాధితులకు నష్టపరిహారం చం

**చర్చ: సత్తుపల్లి/ సెప్టెంబర్29**

సత్తుపల్లి పట్టణంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ముఖ్యంగా ద్వారకాపురి కాలనీలో ఇళ్ల స్థలాలు లేక ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని ఉంటున్న వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి పట్టాలు పంపిణీ చేయాలని సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ వల్ల నష్టపోతున్న ఇళ్లకు నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని కోరుతూ సిపిఐ సత్తుపల్లి ద్వారకాపురి కాలనీ శాఖ కమిటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి లో భారీ ర్యాలీ నిర్వహించి తాహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణంలో వేలాదిమంది పేదలు ఇళ్ల స్థలాలు లేక ఒక్కొక్క ఇంట్లో మూడు నాలుగు కుటుంబాలు నివాసం ఉంటున్నాయని గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ పేరుతో పేదలను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ పట్టణంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ద్వారకాపురి కాలనీ విరాట్ నగర్ ప్రాంతాల్లో బాంబ్ బ్లాస్టింగ్ వల్ల ఇళ్ళు పగుళ్లు వచ్చి అనేక ఇబ్బందులు పడుతున్నారని వర్షానికి తడుస్తూ ఎప్పుడు



కూలిపోతాయో తెలియక ఆందోళనలో జీవిస్తున్నారని ఎన్టీఆర్ కాలనీ వెంగళరావు నగర్ లో మరమ్మత్తులు చేసినట్లు ద్వారకాపురి కాలనీ విరాట్ నగర్ లో కూడా మరమ్మత్తులు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎన్టీఆర్ కెనాల్ ఉండటం వల్ల చెట్లు పొదలు పెరిగి పాములు ఇళ్లల్లో చొరబడుతున్నాయని పాములతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎన్టీఆర్ కెనాల్ వెంటనే పూడ్చి వేసి పేదలకు ఇళ్ల స్థలాలకు పంపిణీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 33 కెవి విద్యుత్ లైన్ కరెంటు సమస్య పరిష్కారం చేయాలని సత్తుపల్లి



ఏడీ ని కలిసి విన్నవించటం జరిగిందని త్వరలోనే వాటిని పూర్తి చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు హామీ ఇచ్చినట్లు దండు ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య, ద్వారకాపురి కాలనీ శాఖ కార్యదర్శి ఎరజాల రాజశేఖర్, ద్వారకాపురి కాలనీ శాఖ అధ్యక్షుడు సీమోను నాగరాజు, మహేష్ ,ఖాసిం ,మాలతి ,పద్మ ,తులసి, మాణిక్యం, నాగన్న ,సూరయ్య, శ్రీదేవి, వెంకటమ్మ ,రమణమ్మ, సుబ్రహ్మణ్యం, బ్రహ్మం, చారి, మహేష్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

**- అధికారుల నిర్లక్ష్యం వల్లే ఆర్టీసీ బస్టాండుకు ఈ దిస్థితి**

**- నిర్వహణ లోపం వల్లే బస్టాండు అసౌకర్యాలు : ఎమ్మెల్యే కూనంనేని**

**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :**ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం, నిర్వహణలోపం కారణంగానే కొత్తగూడెం బస్టాండు అసౌకర్యాలకు గురవుతోందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. సోమవారం ఆయన ఆకస్మికంగా బస్టాండును సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా అసౌకర్యాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులను నిలదీశారు.జిల్లా కేంద్రంలో ఉన్న బస్టాండుకు ప్రతిరోజు వేలాది మంది ప్రయాణికులు వస్తారని, అయితే త్రాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్వహణ, ఆవరణ పారిశుద్ధ్యం వంటి అంశాల్లో తీవ్ర లోపాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. సిబ్బందిని



వేధించడం మాని, ప్రయాణికుల సౌకర్యాల మెరుగుపై దృష్టి పెట్టాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ప్రయాణికుల ఫిర్యాదులు అందితే తగిన చర్యలకు సిఫారసు చేస్తానని ఎమ్మెల్యే హెచ్చరించారు. అలాగే గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.బస్టాండు అభివృద్ధి కోసం నూతన భవనాల నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. త్వరలో నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యేతో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కందుల భాస్కర్, ఆర్టీసీ అధికారులు ఈ సందర్శనలో పాల్గొన్నారు.


# జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**- రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ - మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు**

**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :**జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) ఐ. రాణి కుముదిని ఆధ్వర్యంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఎలక్షన్ సూపరింటెండెంట్ రంగ ప్రసాద్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రెండు విడతల్లో, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయి. కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం



పూర్తయ్యాయని, మొదటి విడత శిక్షణా తరగతులు కూడా ముగిసినట్లు తెలిపారు.ఎస్ఈసీ రాణి కుముదిని మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, చట్టం%-%శాంతి భద్రతా పరిస్థితుల పర్యవేక్షణ వంటి అంశాలపై కలెక్టర్లు, ఎస్పీలకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి మౌలిక సౌకర్యాలతో పాటు భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక



దృష్టి పెట్టాలని సూచించారు. సున్నిత ప్రాంతాల్లో అదనపు బలగాలు మోహరించి, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కూడా ఆదేశించారు.

# ఈ ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు.















**నల్గొండ,29.9.2025** సోమవారం ఉదయాదిత్య భవన్లో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి 2025- 26 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల పై సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లలో భాగంగా 375 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సన్నధాన్యానికి, దొడ్డ ధాన్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని చెప్పారు. రైస్ మిల్లర్లు ముందుగానే బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ముందే


కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించాలన్నారు. లారీల సమస్య రాకుండా ముందే చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతుల నుండి ఎక్కడ కమిషన్లు తీసుకోవద్దని, ఒకవేళ అలాంటివి ఏమైనా తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యానికి సంబంధించి నాణ్యత పై డివిజన్, మండలాల వారిగా కమిటీలను నియమించనున్నట్లు కాగా ఈ సంవత్సరం జిల్లాలో ఖరీఫ్లో 6,30,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని అంచనా వేయడం జరిగిందని,ఇందులో 1,65,000 మె. టన్నుల సన్నధాన్యం,తక్కినది దొడ్డ ధాన్యం వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ దాన్యానికి క్వింటలుకు 2389 /-రూపాయలు, సాధారణ రకానికి2369/- రూపాయలు మరియు 500 రూపాయలు బోనస్ ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు .జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్ ,పౌర సరఫరాల జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యానాయక్,, ఆర్టీవో లావణ్య, ఏఈవోలు, ఐకెపి ఇన్చార్జీలు, పిఎసిఎస్ ఇన్చార్జీలు, ఏపీఎంలు ,ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్, , నల్గొండ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ అధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. జారీ చేసిన వారు సహాయ సంచాలకులు, సమాచార శాఖ, నల్గొండలి

# తిమింగలాలు తిరిగే తీరంలో.




బెగ్గర్స్ కాలనీలో ఆకలి నిద్ర లేసింది. శారీరక-మానసిక అవిటి దేహాలను ఈడ్చుకుంటూ బిచ్చమెత్తుకోటానికి ఎళ్తుంరు ఆడున్న బిచ్చగాళ్లు. ఇరువై ఏండ్ల చంద్రి గుడా ఒడి ఉయ్యాలలో తన ఆర్నెల్ల బిడ్డను వడుకోవెట్టుకొని భిక్షాటనకు బయల్దేరింది. ఎన్కంగ తోకాడిస్తు పులిరాజు. నాలుగు గుడిసెలు దాటంగనే ఊతకర్రతో కుంటుకుంటు మెల్లకన్ను గుర్విగాడు ఎదురైండు. వానికి ముప్పయ్యేండ్లు ఉంటయిగని లగ్గం కాలే. పెనిమిటి సచ్చివొయి ఒంటరిగ ఉంటున్న చంద్రి మీన మనసువడ్డడు.చంద్రికాడికొచ్చి.. "చంద్రీ! నేను చెప్పింది ఆలోచించినవా? నువ్వంటే నాకు శానా ఇష్టవే! మనంలగ్గం చేస్కుందం! నిన్ను, నీ బిడ్డను మంచిగ సూస్కుంటనే!" అన్నడు.మునుపు గుడా రెండుమూడు సార్ల ఇట్టనే అన్నడు."నాతోని కాదులే గని ఇంకెవల్లనన్న సూస్కో!" అంది చంద్రి."అట్టనమాకే చంద్రి! నిన్ను కూకోవెట్టి సాత్తనే! అమ్మతోడు నన్ను నమ్ము!" అంటు చంద్రి చేయి వట్టుకొని.. తన నెత్తిన వెట్టుకొని ఒట్టేసుకోవోయిండు. గంతే%ౌ%ఏక్దమ్మున పులిరాజు 'భౌ భౌ!' అంటూ రెండు కాళ్లెత్తి గుర్విగాని మీదికి పులిలా దుంకవోయింది. తప్పించుకోవోయిన గుర్విగాడు కింద వడ్డడు."రేయ్ రాజూ ఆగు!" అంది చంద్రి.గుర్విగాడు మెల్లిగా లేసి ముఖం మాడ్చుకొని ఎల్లివోయిండు.గస వెడ్తున్న పులిరాజు తల నిమిరి 'పోదం పా!' అన్చెప్పి.. ఆటో అడ్డా కాడికొచ్చింది చంద్రి.బిడ్డను జాగ్రత్తగా వట్టుకొని అక్కడ రెడీగ ఉన్న షేరింగ్ ఆటో ఎక్కి కూకుంది. పులిరాజు గుడా ఆటోలకు దుంకి చంద్రి కాల్ల కాడ కూకుంది. గుర్విగాడు గూడ అప్పుడే వచ్చి డ్రైవర్ పక్కన కూకుండు. ఆటో నిండంగనే డ్రైవర్ ఆటోను ముందుకు వోనిచ్చిండు.ఆటో కుదుపులకు, రోడ్డుపై హారన్ల మోతలకు ఏడ్పందుకున్న బిడ్డకు చనుబాలు అందించింది. బిడ్డకు పాలువడ్తున్న చంద్రికి సచ్చివోయిన అమ్మ యాదికొచ్చింది. బిచ్చమెత్తుకోను వోయేటప్పుడు అమ్మ గుడా తనకు ఇట్టనే పాలు పట్టి ఉంటది అనుకుంది. అమ్మ ఇప్పుడు బతికి లేదు. తమని ఇడ్సివెట్టి ఎటో ఎల్లివొయిన అయ్య యాదికచ్చి చంద్రి కళ్లల్ల నీళ్లు తిరిగినయి. చంద్రి ఆలోచనలు ఎనకటి రోజులల్లకు వొయినయి.గప్పుడు చంద్రికి పదేల్లుంటయి. బెగ్గర్స్ కాలనీ పక్కనున్న వీధి బళ్లె నాలుగో క్లాసు సద్వుకుంటంది. అమ్మ, అయ్య గిదే యాలకు బడికాడ తననొదిలి అడుక్కోటానికి వోయేటోల్లు. అయ్యకు ఓ కాలు ఓ చేయి లేదు. అమ్మ బాగనే ఉంది గని కాళ్లకు దెబ్బలు తగిలినట్టు కట్లు కట్టుకొని అడుక్కోనేది. అమ్మకు చీప్ లిక్కరు, కల్లు, గంజాయి తాగుడు అలవాటు. పరాయి మొగోల్లతో కల్సి తాగి ఏ అద్దరాత్రో వచ్చేది. అయ్య జేబిల డబ్బుల్ని దొబ్బుక వొయి గుడా తాగేది. అయ్య ఎంతో నచ్చచెప్పి సూసిండు. అమ్మ మారకపోంగా.. ఫుల్లుగ తాగొచ్చి అయ్యనే కొట్టేది. కాలు, చేయి లేని అయ్య ఏం చేయలేక దెబ్బలు తిని ఊకునేటోడు. అమ్మ ప్రతిరోజూ తాగొచ్చి చేసే రచ్చను తట్టుకోలేక.. అయ్య ఇల్లిడ్సివెట్టి ఎటో ఎల్లివోయిండు. మల్ల తిరిగి రాలే. జీవుల గోస పట్టని కాలం పగలు రాత్రులను ఎనక్కి నెట్టుకుంట నడుస్తనే ఉంది.అందరు ఆడివిల్లల తీర్గనే చంద్రి గూడ ఎదిగింది. వయసుకొచ్చింది. కాలనీకి కొత్తగా వచ్చి ఆటో నడ్పుకుంటున్న లచ్చుంగాడు.. చంద్రిని రోజు సూస్తుండేటోడు. ఒక రోజు వాళ్లమ్మను కలిసి.."అక్కా! చంద్రి అంటే నాకు బవు ఇష్టం! నాకు నా అనే వోల్లు ఎవ్వరు లేరు! నూ ఒప్పుకొంటే చంద్రిని లగ్గం జేస్కుంట!" అని అడిగిండు. నడిపేది కిరాయి ఆటోనే అయినా బాగనే సంపాయిస్తడు. అడిగిన వారం రోజుల్లోనే.. చంద్రిని లచ్చుంగానికిచ్చి లగ్గం జేశింది అమ్మ. ముగ్గురూ ఒక్కతానే ఉంటున్నరు. కాపురం మంచిగనే నడుస్తోంది.తెల్లార్తుంది చీకటి వడ్తోంది. అమాస పున్నాలు వొస్తున్నయి వోతున్నయి. కాలం గిర్రున తిరుగుతనే ఉంది.అమ్మ తాగుడు మాన్తలేదు. పిచ్చిదాన్లెక్క తయారైంది. అప్పుడప్పుడు లచ్చుంగాడే కంపౌండు కల్లు తెచ్చిచ్చేటోడు. తాగి బువ్వ గూడ తినకుండ వడుకునేది. ఆరోగ్యం మొత్తం ఖరాబ్జేస్కుంది. మూలిగే నక్క మీన తాటిపండు వడ్డట్టు.. ఒకనాడు జొరమొచ్చి మంచాన వడింది. ఇంగ లేవనేలే. అట్టనే సచ్చివోయింది.లచ్చుంగాడు సుత పాణం బాగుంటలేదని ఆటో నడ్పవోతలేడు. లోజొరంతో ఉంటుండు. రోజురోజుకూ చిక్కి వోతుండు. ఇటు చంద్రికేమో మూడో నెల. అమ్మ లేదు. కట్టుకున్నోడు మంచాన వడ్డడు. బువ్వకే కష్టమై.. మూన్నెల్ల కడ్పుతోని బిచ్చమెత్తుకోను బోవాల్సొచ్చింది. గప్పుడే ఓనాడు బిచ్చమడుక్కొని తిరిగొస్తుంటే.. ఓ కుక్కపిల్ల ఎంటవడి ఇంటికొచ్చింది. తెల్లగ ముద్దుగున్న గా కుక్కను దగ్గరికి దీశింది చంద్రి. తాము తిన్నదాంట్లో దానికీ కొంచెమంత వెట్టేది. దాంతోని ఆ కుక్క చంద్రిని ఇడ్సివెట్టి ఉండేది కాదు. లచ్చుంగాడు మంచాన పడినాక.. తనకు ఆ కుక్క పిల్లే తోడైంది. దానికి 'పులిరాజు' అని పేరెట్టుకుంది. బిడ్డలెక్క సాకింది. తనకు కాన్పయి ఆడ బిడ్డ పుట్టింది. బిడ్డ పుట్టిన నాలుగు నెల్లకే అర్థం గాని రోగంతో లచ్చుంగాడు సచ్చివొయిండు. నా అనేవాల్లెవ్వరు లేని అనాధైంది చంద్రి. ఒక్క పులిరాజే తనకు తోడు.అట్టా ఆలోచిస్తున్న చంద్రి గ్నాపకాల్లోంచి బయటికొచ్చి కళ్లు తుడ్చుకుంది. కాళ్ల దగ్గర కూకోనున్న పులిరాజు తలపై నెనరుగా నిమిరింది. గప్పుడే ఆటో ఆపి.. "ఇంజన్ బౌలి రైతుబజార్.." అని కేకేసిండు ఆటో డ్రైవర్."నేను దిగుత అన్న!" అనుకుంట.. బిడ్డను భద్రంగ వట్కొని ఆటో దిగింది చంద్రి.పులిరాజు సుత కిందికి దుంకింది. మెల్లకన్ను గుర్విగాడు గుడా గాడనే దిగిండు.అక్కడ జనం కిక్కిరిసి ఉన్నరు. వాహనాలతోని ట్రాఫిక్ జామ్ అయింది. రైతుబజార్ వైపు నడుస్తోన్న చంద్రి పక్కకెల్లి.. ఓ కారు మెల్లంగ వోతున్నది. అందులంగ ఒకతను కారు అద్దాలు కిందికి దింపి గుట్క నమిలి తుపుక్కున ఉమ్మేసిండు. అది పులిరాజు మీద వడింది. మల్ల గుడా పులిరాజు వైపు సూస్కుంటనే కాండ్రించి ఉమ్మేసిండు. తెల్లటి పులిరాజు మీన గుట్కా మరకలు గలీజుగ అగ్పడ్తున్నయి. గవ్విటిని సూశిన చంద్రికి ఒల్లు మండింది."గిదేంది సారూ? కళ్లు అగ్పడ్తలేవా? అది మనలాంటి జీవి గాదా? దానిమీద అట్టా ఉమ్మేసినరేందీ?" అనడిగింది. అతను చంద్రి వైపు ఈసడింపుగా చూసి.. డ్రైవర్‌ను కారు ఆపమని సైగ చేసిండు. కిందికి దిగి మల్ల పులిరాజుమీద కాండ్రించి ఉమ్మేసి.. "మల్ల గుడా ఊసిన! అయితేందీ? ఏం చేస్తవ్?" అన్నడు దబాయింపుగా.తట్టుకోలేనంత కోపమొచ్చింది చంద్రికి. అది కుక్క కాదు. తన బిడ్డ లెక్క. దానిమీద ఉమ్మేసి, పైయంగా దబాయిస్తే ఊకుంటదా చంద్రి? "ఏం సారూ? నూ మనిషివేనా? అన్నం తింటున్నవా? గడ్డి తింటున్నవా?" అనడిగింది.దాంతోని అతని అహం దెబ్బ తిన్నది. కోపంగా చంద్రి చెంపమీద ఛెళ్లున దెబ్బేసిండు. బలహీనంగా ఉన్న చంద్రి తూలి కింద వడింది. ఒళ్లోని బిడ్డ గుడా కిందవడి ఏడుస్తోంది. ఆడ్నే ఉన్న గుర్విగాడు గమనించి బిడ్డను గబుక్కున ఎత్తుకొని.. ఏడుస్తున్న బిడ్డను సంజాయిస్తుండు. కింద వడిన చంద్రి సివంగిలా పైకిలేసి.. తనని కొట్టినతని చొక్కా వట్టుకొని గట్టిగా ఊపి ఇసిరేసింది. అతను తూలి పడబోయి నిలదొక్కుకొని.. మల్ల చంద్రిని కొట్టటానికి చేయెత్తిండు. గింతల్నే జరిగిందంతా చూస్తున్న ఒకతను అడ్డమొచ్చి.. ఆ కొట్టినోని చేయి పట్టుకొని.. "ఏందిరాబై తమాషా జేస్తున్నవా? తప్పు చేస్తవ్!ఆడపిల్ల అని సూడకుండ కొడ్తవ్! సదూకున్నోని లెక్కనే ఉన్నవ్ గదా! గుట్కా తిని ఏడ ఉమ్మేయాలో తెల్వదా? బుద్ధున్నోడు ఎవడైన కుక్క మీద ఉమ్మేస్తడా?" అనడిగిండు.అంతల్నే అక్కడికి ఇద్దరు కానిస్టేబుళ్లు వచ్చింరు. "ఏం జరుగుతుందిక్కడా? ట్రాఫిక్‌ల గీ లొల్లేంది?" అనుకుంట ఆడ గుమికూడినోల్లను ఎల్లగొట్టింరు. "సార్! వీళ్లను స్టేషన్‌కు తీస్కపోండి! వీళ్ల గొడ్వేందో తెలుస్తది!" అన్నడు.. చంద్రిని కొట్టబోతుంటే అడ్డమొచ్చినతను.పోలీస్టేషన్ రైతుబజార్ పక్కనే ఉంటది. "చల్ నడువురి స్టేషన్‌కు! ఏం జరిగిందో స్టేషన్ల చెప్పుకోంరి!" అన్నడు కానిస్టేబుల్."నాకేం బయమా? స్టేషన్కు వస్త సార్! ఏం జరిగిందో? తప్పు చేసిందెవలో స్టేషన్లనే తేలాలే!" అన్చెప్పి.. గుర్విగాని తానున్న బిడ్డని తీస్కొని పోలీస్టేషన్ వైపు నడిచింది చంద్రి.ఉమ్మేసినతను డ్రైవింగ్ చేస్తున్నతన్ని.. 'నువ్వెళు!' అన్నట్లు సైగ జేసిండు.ఆయినె కారు స్టార్ట్ చేయంగనే.. కానిస్టేబుల్ కారుకు అడ్డం పోయి.. "యాడికి బోతున్నర్ సార్? స్టేషన్‌కు నడువురి!" అని డోర్ తీసి లోపల కూర్చుండు.కారును పోలీస్టేషన్‌కు తోల్కచ్చి ఆపంగనే.. తాళం చేతులు తీసుకొని కారు దిగిండు కానిస్టేబుల్. ఆ కారు నడిపినతను ఆడంగా జారుకునే ప్రయత్నం చేస్తుంటే కానిస్టేబుల్ సూశి.. "నిన్ను సూస్తనే ఉన్న! ఏం సంగతీ? పారిపోదమన్కుంటున్నవ్ లే? కార్ల ఏం రవాణా జేస్తుంరు? నడువు స్టేషన్లకు!" అన్కుంట అతణ్ని లాక్కొచ్చి స్టేషన్‌లో కూర్చోవెట్టిండు.ఇంకో కానిస్టేబుల్ ఉమ్మేసినతన్ని వెంటబెట్కొచ్చిండు. చంద్రి, గుర్విగాడు గుడా ఆపాటికే స్టేషన్కొచ్చింరు. వాళ్లందర్ని ఎస్సైకి చూపించి.. జరిగిన కథంతా చెప్పిండు కానిస్టేబుల్."ఏం సంగతి గుట్కా

## మూవీ పైరసీ గ్యాంగ్‌ని పట్టుకున్న పోలీసులు సంచలన విషయాలు వెలుగులోకి




**హైదరాబాద్, సెప్టెంబరు29:** సినిమాల పైరసీ వల్ల నిర్మాతల కష్టం వృథా అవుతోందని. ఈ పరిశ్రమ బాగా ప్రభావానికి గురవుతోందని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. పైరసీపై తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పేర్కొన్నారు. నాలుగు నెలలు కష్టపడి దర్యాప్తు చేశామని గుర్తుచేశారు. దేశంలో మొదటి సారి పైరసీ చేస్తున్న ఓ గ్యాంగ్‌ను పట్టుకున్నామని వెల్లడించారు. 2023లో భారత దేశంలోని చిత్ర పరిశ్రమ రూ. 22,400 కోట్లు పైరసీతో నష్టపోయిందని చెప్పుకొచ్చారు సీపీ సీవీ ఆనంద్ తెలుగు చిత్ర పరిశ్రమకి నష్టం.2024లో తెలుగు చిత్ర పరిశ్రమ రూ. 3700 కోట్లు నష్టపోయిందని తెలిపారు. ఈ అంశాలన్నీ దృష్టిలో ఉంచుకుని సమగ్ర దర్యాప్తు చేశామని పేర్కొన్నారు. పైరసీ మూవీస్ వల్ల ఆన్‌లైన్ బెట్టింగ్ లకు కూడా ప్రేక్షకులు అలవాటు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఓ వెబ్‌సైట్, టెలిగ్రామ్ ద్వారా పైరసీ మూవీలు స్ట్రీమింగ్ చేస్తున్నారని వివరించారు. సర్వర్స్ హ్యాకింగ్‌తో పాటు క్యామ్ కార్డర్ ద్వారా నిందితులు సినిమాలను పైరసీ చేస్తున్నారని తెలిపారు. బెట్టింగ్ గేమింగ్ యాప్స్ నిర్వాహకులు పైరసీ చేసేవారికి డబ్బులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు సీపీ సీవీ ఆనంద్.బెట్టింగ్ యాప్ నిర్వాహకుల ప్రచారం..'బెట్టింగ్ యాప్ నిర్వాహకులు పైరసీ మూవీల ద్వారా వారి యాప్‌లను ప్రచారం చేసుకుంటున్నారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు అందుకున్న వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. తమిళ్ బ్లాస్టర్స్, ఫైవ్ మూవీ రూల్స్, తమిళ్ మూవీ వెబ్‌సైట్‌లలో పైరసీ సినిమాలను అందుబాటులో ఉంచుతున్నారు. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన జానా కిరణ్ కుమార్ అత్తాపూర్‌లోని మంత్ర మాల్ థియేటర్‌లో సినిమా కాపీ చేశాడు. ఫిర్యాదు అనంతరం 44 మంది అనుమానితులను విచారించిన తర్వాత అసలు నిందితుడు జానా కిరణ్ కుమార్ తేలింది.చాలా సినిమాలని అత్తాపూం"లోని మంత్ర థియేటర్‌లో మొబైల్‌తో రికార్డ్ చేసి సిరిల్ అనే వ్యక్తికి అందచేశారు. నలభై మూవీలు థియేటర్‌లో కాపీ చేశాడు. ప్రతి సినిమాకు 300 నుంచి 400 డాలర్లను బిట్ కాయిన్స్ రూపంలో కిరణ్ కుమార్ తీసుకుంటున్నాడు. అనంతరం క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ ఫ్లాట్ ఫాంని ఉపయోగించి ఇండియన్ కరెన్సీలోకి మార్చుకుంటున్నారు. సినిమా పైరసీ చేయడానికి అనువైన సీటు చూసుకుని. టికెట్ బుక్ చేసుకుని హై ఎండ్ కెమెరా ఉన్న ఫోన్‌తో రికార్డ్ చేస్తారు. స్క్రీన్ ఆఫ్ ఉన్నా కెమెరాల్లో వీడియో రికార్డ్ చేసే యాప్ ద్వారా అనుమానం రాకుండా ఇదంతా చేస్తున్నారు. అలాగే, బీహార్‌కు చెందిన అర్సలన్ అహ్మద్ కూడా హిందీ భోజ్‌పురి సినిమాలు రికార్డ్ చేసి సిరిల్‌కు పంపుతాడు' అని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.పైరసీలో సిరిల్ అనే వ్యక్తి కీలకం.'సత్యమంగళానికి చెందిన సుధాకరన్ సినిమాలు పైరసీ చేసి సిరిల్‌కు ఇస్తాడు. సిరిల్ అనే వ్యక్తి ప్రధాన నిందితుడు. ఆయన కరూర్‌కు చెందినవాడు. సమగ్రంగా దర్యాప్తు చేశాక సిరిల్ కీలకం అని తేలింది. నాలుగు వెబ్‌సైట్లను 2020 నుంచి నడుపుతున్నాడు. కంప్యూటర్ సైన్స్ చేసి ఈజీ మనీకి అలవాటు పడి ఈ మార్గాన్ని ఎంచుకున్నాడు. ఏజెంట్‌లను నియమించుకుని అన్ని భాషల సినిమాలను పైరసీ చేశాడు. నెదర్లాండ్ ఐపీ అడ్రస్ ద్వారా ఈ సినిమాలను వెబ్‌సైట్లల్లో అప్‌లోడ్ చేశాడు. ప్యారిస్ లొకేషన్ చూపిస్తూ మరో రెండు సర్వర్‌లను కూడా వినియోగిస్తున్నారు.ఎవరూ తమ వరకు రారని. అన్ని జాగ్రతలు తీసుకున్న కూడా తమకు పట్టుబడటంతో సిరిల్ విస్మయం వ్యక్తం చేస్తున్నాడు. బెట్టింగ్ యాప్‌లు రూ. 9 లక్షలు నెలకు జీతం లాగా సిరిల్‌కు ఇస్తున్నాయి. నెలకు సుమారు 15 సినిమాలను అప్‌లోడ్ చేస్తున్నాడు. తమిళ్ బ్లాస్టర్స్ అనే ఒక వెబ్‌సైట్‌లోనే 500 మూవీలు అప్‌లోడ్ చేశాడు. ఇటీవల విడుదలైన కుబేర మూవీ కూడా సిరిల్ వద్ద గుర్తించాం. 10 క్రిప్టో కరెన్సీ వ్యాలెట్లు, మూడు బ్యాంకు ఖాతాలను వినియోగిస్తున్నారు సిరిల్. క్రిప్టో కరెన్సీని యూఎస్ డాలర్‌లోకి ట్రేడింగ్ చేసే అశ్విని కుమార్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నాడు. అశ్విని కుమార్(22) అనే వ్యక్తి డిజిటల్ మీడియా సర్వర్‌లను హ్యాక్ చేసి సినిమాను కాపీ చేస్తాడు' అని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

## తెలంగాణకు ప్రత్యేక స్థానం తెచ్చిన పండగ బతుకమ్మ



**సిద్దిపేట, సెప్టెంబర్ 29:** ప్రపంచంలోనే తెలంగాణకు ప్రత్యేక స్థానాన్ని తెచ్చిన పండగ.. బతుకమ్మ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. ప్రపంచంలో పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉందని ఆయన పేర్కొన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కొండపాక మండలం మర్పడ్గ శ్రీ విజయ దుర్గా సమేత శ్రీ సంతాన మల్లిఖార్జునస్వామివారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతోపాటు.. ప్రత్యేక రాష్ట్ర సాధనతో ఈ పండుగలు విశ్వ విఖ్యాతమయ్యాయని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ఎప్పుడు ప్రారంభమైందో.. నాటి నుంచి ఈ బతుకమ్మకు చాలా గొప్ప గుర్తింపు వచ్చిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మని రాష్ట్ర పండుగగా జరుపుకున్నామన్నారు. ఏ దేశంలో ఉన్నా.. ఎక్కడున్నా తెలంగాణ వాళ్ళు చాలా గొప్పగా ఈ బతుకమ్మ పండగను జరుపుకుంటారని వివరించారు. ఈ పండుగ వెనుక సైన్స్ కూడా ఉందన్నారు. కొత్తగా వచ్చిన వర్షపు నీటిలో కీటకాలు ఉంటాయని.. వాటిని శుభ్రం చేయటం కోసం తంగేడు, గునుగు పువ్వులను నీటిలో వేస్తారన్నారు. దీని వల్ల నీరు పరిశుభ్రమవుతుందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని తాను ప్రార్థించానన్నారు. ఈ రాష్ట్రం ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు.

## తెలంగాణ డీజీపీకి బీఆర్ఎస్ కీలక సూచనలు



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా నియమితులైన తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనర్‌కు బీఆర్ఎస్ టెక్ సెల్ కీలక సూచన చేసింది. కొత్తగా నియమితులైన డీజీపీ వచ్చిన మొదటి రోజే సోషల్‌మీడియా కేసుల గురించి ప్రస్తావించారని, సోషల్‌మీడియా యాక్టివిస్టులు జాగ్రత్తగా ఉండాలని పరోక్షంగా హెచ్చరించారని పేర్కొంది. రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ సోషల్ మీడియా మీదున్న భయంతో అక్రమ కేసులు పెట్టాలని పోలీసులపై ఒత్తిడి తెస్తున్న నేపథ్యంలో.. సోషల్ మీడియా కేసుల్లో అత్యుత్సాహం ప్రదర్శించొద్దు అని హైకోర్టు ఇటీవలే విడుదల చేసిన మార్గదర్శకాలు మీకొకసారి గుర్తుచేస్తున్నామని తెలిపింది. హైకోర్టు మార్గదర్శకాలు ఇవే.. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసేముందు ఫిర్యాదుదారుడు స్వయంగా బాధితుడా కాదా అనేది తేల్చుకోవాలి. సోషల్ మీడియా పోస్టుల వల్ల పరువుపోయిందని మూడో వ్యక్తి ఫిర్యాదు చేస్తే చెల్లదు. ఏదైనా ఫిర్యాదు అందుకున్నా అందులో తీవ్ర నేరారోపణ ఉంటే, పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుకు ముందే ప్రాథమిక విచారణ జరిపి చట్టపరమైన చెల్లుబాటు అంశాలు ఉన్నాయో లేవో తేల్చాలి.. ఉంటేనే కేసు పెట్టాలి. హింస, ద్వేషం, అశాంతిని ప్రేరేపిస్తున్నారు అనే ఆరోపణలు ఉన్న పోస్టులపై ప్రాథమిక ఆధారాలు ఉంటేనే కేసు నమోదు చేయాలి. ఘాటైన విమర్శనాత్మక రాజకీయ పోస్టులు, ప్రసంగాలపై పోలీసులు యాంత్రికంగా కేసులు నమోదు చేస్తే చెల్లదు. అవి శాంతిభద్రతలకు ముప్పు చేకూరేలా ఉంటేనే చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలి. పరువు నష్టం వాటిల్లిందని చెప్పి పోలీసులు నేరుగా కేసులు నమోదు చేయడానికి వీల్లేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే సంబంధిత మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించాలని పోలీసులు సూచన చేయాలి. యాంత్రిక ఆరెస్టులకు వీల్లేదు. సుప్రీంకోర్టు అర్నేశ్‌కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ కేసులో జారీచేసిన మార్గదర్శకాలను పోలీసులు విధిగా అమలు చేయాలి.? రాజకీయ ప్రసంగం లేదా పోస్టు లేదంటే ఇతర సున్నిత వ్యక్తీక రణ అంశాలపై ఫిర్యాదులు/పోలీసుల చర్యలు చట్టబద్ధం గా ఉండాలి. వీటిపై పోలీసులు ఎఫ్ఆర్ నమోదుకు ముందు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నుంచి లీగల్ ఒపీనియన్ తీసుకుని ముందుకు వెళ్లాలి. రాజకీయ ప్రేరేపిత ఫిర్యాదులు పనికిమాలి నవని నిర్ధారణకు వస్తే ఆ కేసు దర్యాప్తును మూసేయాలి. దర్యాప్తునకు కారణాలు లేవని పేర్కొంటూ కేసు మూసే యాలి.సోషల్ మీడియా కేసులు పెట్టేముందు ఈ మార్గదర్శ కాలను దృష్టిలో ఉంచుకోవాలని నూతన పోలీసు బాసులకు విజ్ఞప్తి చేస్తున్నామని బీఆర్ఎస్ తెలిపింది.కోర్టుల నుంచి అక్షింతలు తప్పవని హెచ్చరించింది.

## ఇక్కడ స్థానిక సంస్థల ఎన్నికలు లేవు ఎస్ఈసీ కీలక ప్రకటన




**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం వేచి చూస్తున్న ప్రజలకు శుభవార్త అందింది. రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేయడంతో.. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల సందడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) రాణి కుముదిని ఎన్నికల నిర్వహణ వివరాలను వెల్లడించారు.స్థానిక సంస్థల ఎన్నికల వివరాలు.ఈ ఎన్నికలు రాష్ట్రంలోని 31 జిల్లాల్లో జరగనున్నాయి. మొత్తం 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డులు, 5,749 ఎంపీటీసీ స్థానాలు, మరియు 656 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే.. కొన్ని ప్రాంతాల్లో కోర్టు వివాదాల కారణంగా ఎన్నికలు జరగడం లేదని ఎస్ఈసీ స్పష్టం చేశారు. ముఖ్యంగా.. 14 ఎంపీటీసీ స్థానాలకు, 27 గ్రామ పంచాయతీలకు, 246 గ్రామ వార్డులకు ఎన్నికల నిర్వహణ సాధ్యం కావడం లేదు. ఇందులో ములుగు జిల్లాలో 25 గ్రామ పంచాయతీలు.. కరీంనగర్ జిల్లాలో 2 పంచాయతీలు ఉన్నాయి. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈ స్థానాల్లో ఎన్నికలు వాయిదా పడ్డాయి.ఎన్నికల సంఘం విడుదల చేసిన తాజా షెడ్యూల్ ప్రకారం.. రాష్ట్రంలోని వివిధ స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం 5 దశల్లో నిర్వహించనున్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు అక్టోబర్ 23, అక్టోబర్ 27 నిర్వహించనున్నారు. ఇక సర్పంచ్ ఎన్నికలు మూడు దశల్లో జరగనున్నాయి. అక్టోబర్ 31, నవంబర్ 4 అండ్ నవంబర్ 8వ తేదీన పోలింగ్ జరుగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామీణాభివృద్ధికి అత్యంత ముఖ్యమైనవి. ఎంపికైన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం, గ్రామాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, పారిశుద్ధ్యాన్ని నిర్వహించడం వంటి కీలక విధులను వీరు నిర్వహిస్తారు.ఈ ఎన్నికల ద్వారా గ్రామాల్లో రాజకీయ భాగస్వామ్యం పెరుగుతుంది. ఇటీవల ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం వలన, వెనుకబడిన వర్గాలకు చెందిన నాయకులు కూడా పరిపాలనలో చురుకుగా పాల్గొనే అవకాశం లభించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ఈ ఎన్నికలు గ్రామీణ ప్రాంత ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించనున్నాయి.

## ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు ముగిసిన మొదటి రోజు విచారణ



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు మొదటి రోజు విచారణ ముగిసింది. (సోమవారం) ఉదయం 11 గంటల నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాంబర్లో విచారణ కొనసాగింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేల తరుపు న్యాయవాదులు పిటిషన్ దారులను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. విచారణకు పిటిషనర్లు కల్వకుంట్ల సంజయ్, చింతా ప్రభాకర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, వారి తరఫు న్యాయవాదులు హాజరయ్యారు. అలాగే.. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, వారి తరుఫు న్యాయవాదులు విచారణలో పాల్గొన్నారు.బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ అసెంబ్లీ స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. రోజులు గడుస్తున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదంటూ.. సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించింది. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక ఆదేశాల జారీ చేసింది. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి మినహా మిగిలిన 8 మంది తాము పార్టీ మారలేదంటూ అఫిడవిట్ల పూర్వకంగా వివరణ ఇచ్చారు. ఫిర్యాదుదారులూ వారికి వ్యతిరేకంగా ఆధారాలు సమర్పించారు. ఈ మేరకు నాలుగు రోజులు ఎమ్మెల్యేల విచారణ కొనసాగనుంది. దీనిలో భాగంగా మొదటి రోజు విచారణ ముగిసింది. కాగా, విచారణ అనంతరం స్పీకర్ నిర్ణయం తీసుకుంటారా..? లేదా సుప్రీంకోర్టును మరికొంత సమయం కోరుతారా. అనేది రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## తెలంగాణ హై కోర్టు స్టే ఎన్నికలు వాయిదా




**హైదరాబాద్, సెప్టెంబరు29 :** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను (సోమవారం) విడుదల చేసింది తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘంమొదట ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. ఆ తర్వాత వార్డులు, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం. అయితే రాష్ట్ర హైకోర్టు స్టే కారణంగా తెలంగాణలో 14 ఎంపీటీసీ, 27 గ్రామపంచాయతీలు, 246 వార్డులకు ఎన్నికలు వాయిదా పడనున్నాయి.మూడు విడతల్లో పంచాయతీ వార్డు ఎన్నికలు.కాగా, మూడు విడతల్లో గ్రామపంచాయతీ వార్డు ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 1998 గ్రామపంచాయతీలు ఉండగా.. 17 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. రెండో విడతలో 5414 గ్రామపంచాయతీలు ఉండగా.. 47,890 వార్డులకు ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం. మూడో విడతలో 5521 గ్రామపంచాయతీలు ఉండగా.. 47,788 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి.రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు.రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 2963, రెండో విడతలో 2786 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనుంది ఎన్నికల సంఘం. మొదటి విడతలో 292, రెండో విడతలో 273 జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

## కేటీఆర్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ఆసక్తికరంగా కొనసాగుతున్నాయి. ప్రతిపక్ష, అధికారపక్షల నాయకుల మధ్య మాటల యుద్ధలు బీకర స్థాయికి చేరుకున్నాయి. నాయకుల సవాళ్లు ప్రతి సవాళ్ల మధ్య రాష్ట్ర రాజకీయాలు అట్టడుకుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. పాలమూరు రంగారెడ్డిపై కేటీఆర్ చెప్పినవన్నీ అబద్ధాలే అని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై ఎక్కడైనా తాను చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఈ మేరకు ఆయన (సోమవారం) మీడియాతో మాట్లాడారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై కేటీఆర్ అయినా హరీష్ రావు అయిన చర్చకు రావాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 90 శాతం పనులు పూర్తి చేసినట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తా అని అన్నారు. లేదంటే మీరు రాజీనామా చేస్తారా.. అని ప్రశ్నించారు. తాను కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందో రాదో అన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.తాను ఏం మాట్లాడానో పూర్తి వీడియో చూస్తే తెలుస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ చర్చకు వస్తే.. పూర్తి వీడియో చూపిస్తా అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు రూ.8 లక్షల కోట్లు బాకీ ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పులి పంజా విసిరితే బీఆర్ఎస్ గద్దె దిగిందని మంత్రి జూపల్లి వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణ బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు.



**హైదరాబాద్:** తెలంగాణ బతుకమ్మ సంబరాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్‌ను సొంతం చేసుకున్నాయి. ఏకంగా రెండు గిన్నిస్ రికార్డులను సాధించి చరిత్ర సృష్టించాయి. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ కార్యక్రమాన్ని అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కోసం 10 వేల మందితో బతుకమ్మ వేడుకను అధికారులు చేపట్టారు. మహా బతుకమ్మ దగ్గర గిన్నిస్ బుక్ రికార్డు సభ్యుల పర్యవేక్షణ చేశారు. ఈ నేపథ్యంలో మహా బతుకమ్మ కార్యక్రమం ఏకంగా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం చేసుకుంది. అతిపెద్ద జానపద నృత్యంగా తెలంగాణ బతుకమ్మ ఒక గిన్నిస్ రికార్డు సాధించింది. మరో రికార్డుగా 66.5 అడుగుల భారీ బతుకమ్మ చుట్టూ ఒకేసారి 1,354 మంది మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆడి మరో గిన్నిస్ రికార్డు క్రియేట్ చేశారు.ఈ మేరకు తెలంగాణ బతుకమ్మ వేడుకకు 2 గిన్నిస్ రికార్డులు దక్కాయి. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి బతుకమ్మ వేడుక నమోదైంది. పది వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ.. పాటలు పాడుతుండగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు వివరాలను నమోదు చేసుకుని ఫలితాన్ని ప్రకటించారు. ఒకేసారి పది వేల మందితో బతుకమ్మ ఆడించి గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడమే లక్ష్యంగా మహా బతుకమ్మ కార్యక్రమం కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ మేరకు అధికారుల అంచనాలను మించి మహా బత్తుకమ్మ రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.

## అమల్లోకి ఎన్నికల కోడ్ మీ వద్ద అంతకు మించి ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా సీజ్



**హైదరాబాద్:** తెలంగాణ పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేశారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచే ప్రారంభమవుతుంది. మ్నొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీడీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ నవంబర్ 11తో ముగుస్తుంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది.ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలు ఉంటాయి. ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు రవాణా అరికట్టేందుకు అధికారులు కఠిన నిబంధనలు అమలు చేస్తారు. నేటి నుంచి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఒక సామాన్య వ్యక్తి రూ. 50 వేల వరకు మాత్రమే నగదు తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. ఎన్నికల కమిషన్ సూచించిన దానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా, సరైన పత్రాలు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేస్తారు.ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే.. ఎన్నికల అధికారులు ఐటీ జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు.

# సీఐఐ సదస్సుకు ఎల్జీ సంస్థకు ప్రత్యేక ఆహ్వానం




**అమరావతి/దక్షిణ కొరియా, సెప్టెంబర్ 29:** దక్షిణ కొరియాలో ఏపీ మంత్రులు పి.నారాయణబీసీ జనార్ధన్ రెడ్డిల బృందం పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా ఎల్జీ కంపెనీ ప్రతినిధులతో మంత్రులు భేటీ అయ్యారు. దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ ఎల్జీ సంస్థ హెడ్ క్వార్టర్‌లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎల్జీ కార్యాలయానికి విచ్చేసిన మంత్రులు పి. నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డిల బృందానికి ఎల్జీ సంస్థ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి అంశాలను ఈ సందర్భంగా ఎల్జీ ప్రతినిధులకు మంత్రులు వివరించారు.అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఎల్జీ సంస్థ ప్రతినిధులను మంత్రులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్‌లో సుస్థిర ప్రభుత్వంతో అభివృద్ధి తీరుతెన్నులు, పెట్టుబడిదారులకు ఉన్న అపార అవకాశాలపై మంత్రుల బృందం వివరించింది. ఈ సమావేశంలో అధికారులు ఎం.టీ.కృష్ణ బాబు, కాటంనేని భాస్కర్, ఈడీబీ పాల్గొన్నారు.

# దారుణం విద్యార్థిని కాళ్లతో తన్నుతూ దాడి

**తిరుపతి జిల్లా, సెప్టెంబర్ 29:**




జిల్లాలోని నారాయణవనం సిద్ధార్థ కాలేజీ హాస్టల్‌లో దారుణం చోటు చేసుకుంది. జూనియర్ విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు విచక్షణారహిత ంగా దాడి చేశారు. కాళ్లతో తన్నుతూ జూనియర్ విద్యార్థి పట్ల కిరాతకంగా ప్రవర్తించారు. సిద్ధార్థ కాలేజీలో మొదటి సంవత్సరం పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు దాడి చేశారు. అంతేకాకుండా తామేదో గొప్ప ఘనకార్యం చేస్తున్నట్లుగా విద్యార్థిని కొడుతున్న దృశ్యాలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. మొత్తం ఆరుగురు సీనియర్ విద్యార్థులు ఈ దారుణానికి పాల్పడ్డారు. దాడి చేయడంతో పాటు ఈ విషయాన్ని బయటకు చెప్తే చంపేస్తాం అంటూ బెదిరింపులకు దిగారు. కాగా... ఈ విషయం బయటపడటంతో వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అయితే ఓ యువతి ప్రేమ వ్యవహారంలో ఈ ఘటన జరిగిందని పోలీసులు చెబుతున్నారు.విషయం తెలిసిన వెంటనే బాధిత విద్యార్థి తల్లిదండ్రులు హుటాహుటిన హాస్టల్‌కు చేరుకున్నారు. గాయపడిన తమ బిడ్డను చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. మంచి భవిష్యత్ కోసం హాస్టల్‌లో ఉండి చదివిస్తుంటే తమ బిడ్డపై ఇంత దారుణంగా దాడికి పాల్పడ్డారంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఘటనపై బాధిత విద్యార్థి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో దాడికి పాల్పడిన ఆరుగురు విద్యార్థులపై నారాయణవనం పోలీసులు కేసు నమోదు చేశారు. సీనియర్ల దాడిలో గాయపడిన విద్యార్థిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మరోవైపు ఈ ఘటనపై సిద్ధార్థ కాలేజ్ యాజమాన్యం వెంటనే స్పందిస్తూ... సీనియర్ విద్యార్థులపై చర్యలు తీసుకుంది. చితకబాదినందుక గాను వారిని సస్పెండ్ చేస్తూ కాలేజ్ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది.

# ఏపీ లిక్కర్ కేసులో కీలక పరిణామం ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్



**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేస్తూ.. ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రూ.2లక్షలతో రెండు ష్యూరిటీలు ఇవ్వాలని ఆదేశించింది. వారంలో రెండుసార్లు సంతకాలు పెట్టాలని సూచించింది. కాగా, ప్రస్తుతం లిక్కర్ కేసులో ఏ-4 నిందితుడిగా ఎంపీ మిథున్ రెడ్డి ఉన్నారు. ప్రస్తుతం రాజమండ్రి జైల్లో ఉన్న మిథున్ రెడ్డి (మంగళవారం) జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# శ్రీగిరి క్షేత్రంలో వైభవోపేతంగా శరన్నవరాత్రులు




**శ్రీశైలం :** జ్యోతిర్లింగం, శక్తిపీఠ క్షేత్రంలో దసరా మహోత్సవాలు నేత్రపర్వంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో రోజైన సోమవారం భ్రమరాంబ అమ్మవారు మహాగౌరి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. నందిని వాహనంగా చేసుకొని నాలుగు చేతుల్లో వర, అభయ ముద్రలతోపాటు త్రిశూలం, ఢమరుకాన్ని ఆయుధాలగా ధరించి దివ్యకాంతులను ప్రసరింపజేస్తూ తెల్లని రంగులో శాంతస్వరూపిణిగా భక్తులను అమ్మవారు కటాక్షించారు.నవదుర్గలలో మహాగౌరి రూపం అత్యంత శాంతమూర్తిగా శాస్త్రాలు చెబుతున్నాయి. మహాగౌరి పార్వతిరూపంలో పరమశివుని భర్తగా పొందేందుకు కఠోర తపస్సు చేసింది. ఈ తపస్సు కారణంగా ఆమె శరీరం నల్లగా మారుతుంది. ఆ తపస్సుకు ప్రసన్నుడైన పరమశివుడు అమ్మవారి శరీరంపై గంగాజలాన్ని చిలకరించాడు. అప్పుడు ఆ దేవి తేజోవంతమైన గౌరవర్ణంతో అలరారింది. అందుకే ఈ దేవి మహాగౌరిగా పిలుస్తారు. దసరా మహోత్సవాల ఎనిమిదో రోజున ఈ దేవిని పూజిస్తారు.

# ప్రకాశం బ్యారేజ్‌కు వరద ఉధృతి



**అమరావతి, సెప్టెంబర్ 29:** ప్రకాశం బ్యారేజ్‌కు వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో కృష్ణానది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ హెచ్చరించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. రేపల్లె , వేమూరు నియోజకవర్గ కరకట్టకు అనుకుని ఉన్న లంక గ్రామాల ప్రజలను అధికారులు నిరంతరం అప్రమత్తం చేయాలని ఆదేశించారు. కృష్ణానది కరకట్ట వెంబడి పరిస్థితిని అధికారులు ఎప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని రెవెన్యూ అధికారులకు, పోలీసులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.కరకట్ట ప్రాంతంలో గండి పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కృష్ణా నది పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు నదిని గానీ, కాలువలను గానీ దాటే ప్రయత్నం చేయవద్దని.. ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. సోషల్ మీడియాలో జరిగే వదంతులను నమ్మవద్దన్నారు. ఎటువంటి విపత్తునైనా ఎదుర్కునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి అనగాని సత్య ప్రసాద్ స్పష్టం చేశారు.కాగా.. ప్రకాశం బ్యారేజీకి వరద భారీగా పెరుగుతోంది. ప్రకాశం బ్యారేజ్ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 6.81 లక్షల క్యూసెక్కులుగా ఉంది. దీంతో అధికారులు బ్యారేజీ 69 గేట్లను పూర్తిస్థాయిలో ఎత్తి వరద నీటిని విడుదల చేశారు. వరద ఉధృతి నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంత అధికారులను రెవెన్యూ శాఖ అధికారులు అప్రమత్తం చేశారు. విజయవాడ బెర్న్‌పార్క్ వద్ద టూరిజం సిబ్బంది అప్రమత్తమైంది. పర్యాటకశాఖ బోట్లను డ్రైవర్లు తాళ్లతో కట్టేశారు. లోతట్టు ప్రాంతాల్లో ఉండే వారితో పాటు లంక ప్రాంతం వాసుల్ని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే బ్యారేజ్ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. వరద ప్రవాహం నేపథ్యంలో అక్టోబర్ రెండున జరిగే దుర్గమ్మ తెప్పోత్సవం కేవలం నది ఒడ్డుకే పరిమితం చేసే అవకాశం ఉంది.

# ఢిల్లీకి చంద్రబాబు, లోకేశ్ ప్రధాని మోదీని కలిసి



**అమరావతి, సెప్టెంబర్ 29:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ దేశ రాజధాని న్యూఢిల్లీ పర్యటన ఖరారైంది. మంగళవారం ఉదయం వీరిద్దరూ న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. సీఐఐ సదస్సు లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తోనూ ఆయన భేటీ కానున్నారు. అక్టోబర్ 16వ తేదీన కర్నూలులో జీఎస్టీ 2. 0 కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీని సీఎం చంద్రబాబు అధికారికంగా ఆహ్వానించనున్నారు. మరోవైపు నారా లోకేశ్ సైతం న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులతో సమావేశమవుతారని తెలుస్తోంది.అక్టోబరు 16వ తేదీన కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. జీఎస్టీ సంస్కరణలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కర్నూలు నగరంలో ప్రధాని రోడ్‌షో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌తోపాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలూ పాల్గొంటారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ఇప్పటికే పూర్తి చేసిన పలు పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ.. శ్రీశైలంలోని మల్లికార్జునస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. ఓర్వకల్లు సమీపంలోని ప్రధాని సభ ఏర్పాటుకు అనువైన స్థలం కోసం జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికే పరిశీలిస్తున్నారు. కాగా, ఓర్వకల్లు సమీపంలో 415 ఎకరాల విస్తీర్ణంలో జైరాజ్ ఇస్పాత్ ఉక్కు పరిశ్రమను ప్రధాని

# యాత్రీ కెఫేను ప్రారంభించిన కేంద్ర మంత్రి



**విజయవాడ, సెప్టెంబర్ 29:** గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉడాన్ యాత్రీ కెఫేను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ఉడాన్ యాత్రీ కెఫేను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు కెఫేలో కాఫీని ఆయనే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ప్రయాణికుల అభిప్రాయాలను కేంద్ర మంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఇలా కాఫీని అందుకోవడం ఆనందంగా ఉందని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమ్మ పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. విమానాశ్రయం ఆవరణలో మొక్కను నాటారు.అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. విమానాశ్రయ అధికారులు, ప్రయాణికులతో కలిసి ఇంత పెద్ద కార్యక్రమం చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. 10 ఏళ్ల క్రితం దేశంలో కేవలం 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండేవన్నారు. ప్రస్తుతం వాటి సంఖ్య 160కి చేరిందని చెప్పారు. ఇన్ని విమానాశ్రయాలు ఉండడం వల్ల.. చిన్న పట్టణాలకు కూడా ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వగలిగామని పేర్కొన్నారు. పట్టణాలకు సైతం ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వడం వల్ల సామాన్యులు సైతం విమానాల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు.ఇక విమానంలో ప్రయాణిస్తున్న సామాన్య ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ సైతం తాము తీసుకు న్నామని వివరించారు. విమానాశ్రయాల్లో తినుబండారాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ ఈ సందర్భంగా తమకు ఫిర్యా దులు అందాయన్నారు. వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తొలిసారి ఉడాన్ యాత్రీ కెఫేను ముంబై విమానాశ్రయంలో ప్రారంభించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దీనికి ప్రయాణికుల నుంచి అనుహ్య స్పందన వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ యాత్రి కెఫేను గన్నవరంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో విజయవాడ ఎంపీ కేశినేని నాని, విమానాశ్రయ ఉన్నతాది ,కారులు తదితరులు పాల్గొన్నారు.గన్నవరం విచ్చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. సోమవారం విజయవాడ ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. అలాగే ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మ వారిని సైతం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయు డు దర్శించుకునే అవకాశం ఉందని సమాచారం. ఇక ఈ రోజు అమ్మ వారు సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. మూల నక్షత్రం కూడా కావడంతో.. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు. మరోవైపు ఈ రోజు అమ్మవారికి ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు.

# జగన్‌పై పీవీఎన్ మాధవ్ షాకింగ్ కామెంట్స్



**ఢిల్లీ:** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత అనేక దేవాలయాలపై దాడులు జరిగాయని ఏబీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. తిరుమల తిరుపతి నిధులతో గుడిల నిర్మాణం చేస్తే మీకేంటి ఇబ్బందని ఆయన ప్రశ్నించారు. నిధులు ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం టీటీడీలో 434 గదులు కూల్చి రూ. 600 వందల కోట్లు ఖర్చు చేశారని మండిపడ్డారు. దేవాలయాలను కించపర్చడంలో దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి కుటుంబం మొదటి నుంచి ఇదే వైఖరి వ్యవహరిస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ పరిపాలన జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని ఆయన చెప్పుకొచ్చారు.ఏపీలో కూటమి నేతృత్వంలో మంచి పాలన జరుగుతుందని మాధవ్ తెలిపారు. డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వడం మంచి పరిణామమని పేర్కొన్నారు. అందుకు కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. పెట్టుబడులకు మంచి అవకాశంగా అమరావతి ఉందని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ పనులు నడుస్తున్నాయని వివరించారు. కొత్తగా కొన్ని పోర్టుల నిర్మాణాలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తామంటూ.. పోలీసులను, కాంట్రాక్టులను బెదిరించడం మంచిది కాదని హెచ్చరించారు. జగన్ వైఖరి మారకపోతే వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా రావని హితవు పలికారు. జగన్మోహన్ రెడ్డి వైఖరిని అన్నివర్గాల ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు.బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేశామని మాధవ్ గుర్తు చేశారు. సెప్టెంబర్ 14వ తేదీ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించామని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో అనేక కార్యక్రమాలు ప్రభావవంతంగా ముందుకు తీసుకెళ్లామని అన్నారు. తమ ప్రాంతంలో ఉన్న సంచార జాతులకు హక్కులను కల్పించే స్ఫూర్తిగా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. విశ్వకర్మ విగ్రహాన్ని రాజధానిలో ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడుని కోరినట్లు చెప్పారు. గుర్రం జాషువా జయంతి పెద్ద ఎత్తున నిర్వహించినట్లు స్పష్టం చేశారు. గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఖాదిసంతల పేరిట ఖాదీ చేనేత వస్త్ర కళలకు సంబంధించిన స్వదేశీ మేళా నిర్వహించనున్నట్లు మాధవ్ పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం నేతృత్వం లో ఖాదీ వస్త్రాల సంత నిర్వహిస్తామని పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు అక్టోబర్ 2న విజయవా డలో నిర్వహించే ఖాదీ వస్త్రాల ప్రారంభోత్సవానికి రాబోతున్నారని తెలిపారు. ఆ సభలో దేశానికి సంబంధించిన వస్తువులను కొనాలని సీఎం పిలుపునిస్తారని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 జనరేషన్‌తో ముందే దసరా, దీపావళి వచ్చిం దని ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ తర్వాత తగ్గిన ధరల పట్టికలను షాపుల ముందు డిస్‌ప్లే చేసే విధంగా ఏర్పాటు చేయా లని ప్రభుత్వం తీసుకుందని మధవ్ స్పష్టం చేశారు.

# వైసీపీ ఆందోళన తిరువూరు కౌన్సిల్‌లో గందరగోళం




**ఎన్టీఆర్ జిల్లా, సెప్టెంబర్ 29:** తిరువూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో గందరగోళం నెలకొంది. అధికార, ప్రతిపక్ష సభ్యుల వాగ్వివాదంతో తిరువూరు నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం దద్దరిల్లింది. వైసీపీ సభ్యులు ఛైర్పర్సన్ పోడియంను చుట్టిముట్టి సభను అడ్డుకున్నారు. అజెండాలో పొందుపర్చిన అంశాలపై చర్చ జరగకుండా వైసీపీ సభ్యులు వ్యక్తిగత అంశాలను సభలో లేవనెత్తారు. ఇద్దరు వైసీపీ కౌన్సిలర్లు వరసగా మూడు కౌన్సిల సమావేశాలకు డుమ్మా కొట్టారు. ఈ క్రమంలో మానవతా దృక్పదంతో తమ ఇద్దరు కౌన్సిలర్ల సభ్యత్వాన్ని పునరుద్ధరించాలంటూ వైసీపీ సభ్యులు చేసిన విజ్ఞప్తిని ఛైర్పర్సన్ తిరస్కరించారు. ఇద్దరు మహిళా కాన్సిలర్లు పెట్టుకున్న విజ్ఞప్తిని అధికారులు ఎజెండాలో పొందుపర్చారు. అయితే వైసీపీ సభ్యుల విజ్ఞప్తికి టీడీపీ సభ్యులు అడ్డుతగిలారు.వైసీపీ సభ్యుల సభ్యత్వాన్ని ఆమోదించటం లేదని ఛైర్మన్ చెప్పటంతో సమావేశంలో ఓటింగ్‌కు వైసీపీ సభ్యులు పట్టుబట్టారు. ఓటింగ్‌లో 10 మంది టీడీపీ సభ్యులు వారి సభ్యత్వం పునరుద్ధరణకు వ్యతిరేకంగా ఓటు వేయగా 9 మంది వైసీపీ సభ్యులు అనుకూలంగా ఓటు వేయటంతో మరోసారి వైసీపీ సభ్యులు.. ఛైర్మన్ పోడియాన్ని చుట్టుముట్టి సభను అడ్డుకున్నారు. ఇద్దరు వైసీపీ సభ్యుల అనర్హత వేటుపై ఓటింగ్‌ను మినిట్స్‌లో రికార్డు చేసి సభ్యులు సంతకాలతో మున్సిపల్ ఉన్నతాధికారుల అనుమతి కొరకు డీఎంఏకు అధికారులు నివేదించారు. రానున్న సమావేశాలకు ఇద్దరు వైసీపీ కౌన్సిలర్లు తమ పదవి కోల్పోయే అవకాశం ఉంది.

# విజయ్ పార్టీ నాయకులపై కేసులు నమోదు

చెన్నై, సెప్టెంబర్ 29 : తమిళనాడులోని కరూర్‌లో టీవీకే పార్టీ నాయకులు నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ పార్టీ అధినేత విజయ్ ప్రచారసభలో శనివారం తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనను రాజకీయం చేయబోమని, దీనిపై విచారణకు నియమించిన ఏకసభ్య కమిషన్ నివేదిక ఆధారంగా తగిన చర్యలుంటాయని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తెలిపారు.తొక్కిసలాట నెలకొన్న ప్రాంతంలో చెల్లాచెదురుగా పడిన చెప్పులు, చిరిగిన బ్యానర్లు, నలిగిన పార్టీ కండువాలు ఈ ఘటనకు మూగసాక్ష్యాలుగా నిలిచాయి. ఈ తొక్కిసలాటలో మృతుల సంఖ్య సోమవారానికి 41కి చేరింది. 80 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.మృతి చెందిన వారిలో ఒక్క కరూర్ జిల్లాకు చెందినవారే 32 మంది ఉన్నారు.



జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఆదివారం ఘటనాస్థలిని పరిశీలించి, దుర్ఘటనకు సంబంధించి ఆరా తీశారు. ఇవాళ (సోమవారం) క్షతగాత్రులను విచారిస్తున్నారు. మృతులకు నివాళిగా (ఆదివారం) కరూర్ జిల్లాలో 15వేల దుకాణాలకు పైగా వ్యాపారులు మూసివేశారు. తొక్కిసలాట ఘటన నేపథ్యంలో టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనంద్, పార్టీ కరూర్ పశ్చిమ జిల్లా కార్యదర్శి మతియళగన్, నిర్మల్‌కుమార్ సహా నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దశలో విజయ్‌ను అరెస్టు చేయవచ్చనే ఊహాగానాలు కూడా వినిపించాయి.

# షర్మిల మత ప్రచారం చేశారు పీవీఎన్ మాధవ్ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: ఏపీ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి హిందూ మనోభావాలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడారని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. టీటీడీ నిధులతో సుమారు 5 వేల దేవాలయాలు నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేశారని గుర్తు చేశారు. దేవాలయాల నిర్మాణాలు ఆర్ఎస్ఎస్ ఎజెండా అని షర్మిల వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దేవాలయాలపై పరిజ్ఞానం లేకుండా, అవివేకంగా షర్మిల మాట్లాడారని విమర్శించారు. ఆమెకు దేవాలయాల వ్యవస్థపై ఎటువంటి అవగాహన, ఆలోచన లేదని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన (సోమవారం) మీడియాతో మాట్లాడారు.వైఎస్ షర్మిల జీవితంలో ఎప్పుడైనా దేవాలయాలను సందర్శించారా అని మాధవ్ ప్రశ్నించారు. మత ప్రచారాలు స్వయంగా భర్తతో కలిసి చేశారని ఆరోపించారు. మత మార్పిడి చేయాలని పెద్ద ప్రయత్నం చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై షర్మిల చేసిన వ్యాఖ్యలపై సోనియాగాంధీ, రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి గతంలో ఏడుకొండలు మూడు కొండలుగా మార్చాలని జీవో ఇచ్చారని గుర్తు చేశారు. తిరుమల తిరుపతి నిధులు ఎలాంటి దుర్వినియోగం అవ్వడం లేదని స్పష్టం చేశారు. నిధులను ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని మాధవ్ వెల్లడించారు.



# సుప్రీంకోర్టును ఆశ్రయించిన సహారా గ్రూప్

మహారాష్ట్ర : సహారా గ్రూప్ కంపెనీల భవిష్యత్తుకు సంబంధించి ఓ కీలక పరిణామం చోటు చేసుకున్నది. కంపెనీ పాలసీ మేకర్స్ ఈ గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు అనుమతి కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. మహారాష్ట్రలోని అంబీ వ్యాలీ, లక్నోలోని షహరా సిటీతో సహా వివిధ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించడానికి అనుమతి కోరుతూ సహారా ఇండియా కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై అక్టోబర్ 14న విచారణ జరిగే అవకాశం ఉన్నది. న్యాయవాది గౌతమ్ అవస్థి దాఖలు ఈ పిటిషన్ దాఖలు చేశారు. సెప్టెంబర్ 6 నాటి టర్మ్ షీట్‌లో పేర్కొన్న నిబంధనలు, షరతులపై గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు అత్యున్నత న్యాయస్థానం అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది సహారా గ్రూప్. పెండింగ్‌లో ఉన్న సహారా గ్రూప్ కేసుల్లో దాఖలు చేసిన మధ్యంతర దరఖాస్తులో కోర్టు ఎప్పటికప్పుడు జారీ చేసిన వివిధ ఆదేశాలకు అనుగుణంగా.. అనుమతి పొందిన తర్వాత ఎస్ఐసీసీఎల్, సహారా గ్రూప్ కొన్ని చరాస్తులు, స్థిరాస్తుల అమ్మకాలను చాలా కష్టంతో చేయగలిగాయని తెలిపింది. ఈ నిధులను సెబీ-సహారా రీఫండ్ ఖాతాలో జమ చేశారు. మొత్తం రూ.24,030 కోట్ల ప్రిన్సిపల్ మొత్తంలో సహారా గ్రూప్ తన చరాస్తులు, స్థిర ఆస్తుల అమ్మకం, లిక్విడేషన్ ద్వారా సుమారు రూ.16వేల కోట్లు సేకరించి, సెబీ-సహారా రీఫండ్ ఖాతాలో జమ చేసింది అని తెలిపింది. ఎస్టేట్ బ్రోకరేజ్



కంపెనీల సేవలను ఉపయోగించినప్పటికీ సహారా గ్రూప్ ఆస్తులను లిక్విడేట్ చేయడం, విక్రయించడంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) అసమర్థతను ఎత్తి చూపుతూ.. సెబీ-సహారా రీఫండ్ ఖాతాలో జమ చేసిన మొత్తాన్ని చాలా కష్టంతో, దరఖాస్తుదారు, సహారా గ్రూప్ ప్రయత్నాల ద్వారా జమ చేశామని ఎస్ఐసీసీఎల్ తెలిపింది.నవంబర్ 2023లో సహారా గ్రూప్ చీఫ్ సుబ్రతా రాయ్ మరణం తర్వాత.. గ్రూప్ తన ఏకైక నిర్ణయాధికారిని కోల్పోయిందని ఎస్ఐసీసీఎల్ పేర్కొంది. ఆయన తన జీవితకాలంలో గ్రూప్ తరఫున అన్ని నిర్ణయాలు తీసుకున్నారని.. దివంగత సుబ్రతా రాయ్ కుటుంబ సభ్యులు సహారా గ్రూప్ రోజువారీ వ్యాపార కార్యకలాపాలు, నిర్వహణలో పాల్గొనలేదని.. అయితే పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడాలనే కుటుంబ సభ్యుల కోరికను దృష్టిలో ఉంచుకుని సహారా గ్రూప్ ఆస్తులను సాధ్యమైనంత ఎక్కువ ధరకు విక్రయించాలని.. ఈ కోర్టు జారీ చేసిన ఆదేశాలను పాటించాలని, సహారా గ్రూప్ బాధ్యతలను తీర్చాలని, ప్రస్తుత ధిక్కార చర్యలను ముగించాలని నిర్ణయించినట్లుగా పిటిషన్‌లో పేర్కొంది. వాటాదారుల ప్రయోజనాల కోసం, ముఖ్యంగా సహారా గ్రూప్ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్ఐసీసీఎల్ తెలిపిందిఎస్ఐసీసీఎల్ ప్రకారం.. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, ఆచరణీయమైన ఆఫర్లు లేకపోవడం, అనేక పెండింగ్ వ్యాజ్యాల కారణంగా ఈ ప్రయత్నాలు ఎలాంటి సానుకూల ఫలితాలను ఇవ్వలేదని.. ఇది సమష్టిగా కొనుగోలుదారుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని, ఆస్తుల మార్కెట్ సామర్థ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేసిందని తెలిపింది. దివంగత సుబ్రతా రాయ్ కుటుంబ సభ్యులు, సహారా గ్రూప్, ఇతర సీనియర్ అధికారులపై బహుళ దర్యాప్తు సంస్థలు విచారణలు ప్రారంభించడం ద్వారా ప్రయత్నాలు మరింత క్లిష్టంగా మారాయని ఎస్ఐసీసీఎల్ పేర్కొంది. తాము పేర్కొన్నవన్నీ సమాంతర, సమన్వయం లేని చర్యలు పెట్టుబడిదారులు, డిపాజిటర్ల మనసులో గందరగోళం, విరుద్ధమైన కథనాలు, అవసరమైన అనుమానాలను సృష్టించడమే కాకుండా సహారా గ్రూప్ తన ఆస్తులను డబ్బు ఆర్జించడానికి, కోర్టు ఆదేశాలను పాటించడానికి చేస్తున్న ప్రయత్నాలను సమర్థవంతంగా అడ్డుకుంటున్నాయని పిటిషన్‌లో పేర్కొంది.

# మహారాష్ట్రలో మత ఘర్షణలు లాఠీచార్జి, 30 మంది అరెస్టు

ముంబై: 'ఐ లవ్ మహమ్మద్' వివాదంపై మహారాష్ట్రలోని అహిల్యానగర్ లో మత ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీచార్జి జరిపారు. 30 మందిని అరెస్టు చేశారు. వివాదం ఇలా మొదలైంది. అహిల్యానగర్ సిటీలోని మలివాడ ప్రాంతంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు 'ఐ లవ్ మహమ్మద్' రంగోలిని ఏర్పాటు చేశారు. దీంతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయని ఆగ్రహిస్తూ ఒక వర్గానికి చెందిన వందలాది మంది సిటీలోని కొత్వాలి పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనలకు దిగారు. దీంతో పోలీసులు అప్రమత్తమై వదంతులు నమ్మరాదని ప్రజలను కోరారు.కాగా, రంగోలి వేసిన వ్యక్తులను స్థానిక పోలీసులు గుర్తించారు. ఇద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఒకరు పోలీసు కస్టడీలో ఉన్నారు. రంగోలి వివాదంతో రోడ్ల పైకి వచ్చిన పలువురిని అదుపు చేసేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి జరిపారు. అహిల్యా నగర్‌లో భద్రతను కట్టుదిట్టం చేశామని, ప్రజలు వదంతులు నమ్మరాదని పోలీసులు కోరారు.



# అన్ని వైపులా లోపం ఉంది కరూర్ తొక్కిసలాటపై చిదంబరం

చెన్నై: తమిళనాడులోని కరూర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనపై కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరంస్ప ందించారు. ఈ ఘటనకు సంబంధించి అన్ని వైపులా లోపం ఉందని ఆయన అన్నారు. నటుడు, టీవీకే నేత విజయ్ ఈనెల 27న కరూర్‌లో నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు కోల్పోయారు.దీనిపై తిరుచ్చిలో మీడియాతో చిదంబరం మాట్లాడుతూ, తొక్కిసలాట ఘటనపై తమిళనాడు కాంగ్రెస్ చీఫ్ కె.సెల్వపెరుంతగై పార్టీ వైఖరిని చెప్పారని, తన అభిప్రాయం కూడా అదేనని తెలిపారు. అయితే నిన్న, ఈరోజు వార్తాపత్రికలు చదవడం, టీవీలో విజువల్స్ చూసిన తర్వాత అన్ని వైపుల నుంచి లోపాలు ఉన్నట్టు తనకు అనిపించిందని చెప్పారు.'ఏవైతే లోపాలు కనిపించాయో వాటి ఆధారంగా ఒక పరిష్కారం సూచించాలని అనుకున్నాను. నా సూచనలను తమిళనాడు చీఫ్ సెక్రటరీకి తెలియచేశాను. ప్రభుత్వానికి కూడా చాలా సూచనలు వచ్చాయి. అన్ని సూచనలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అన్ని రాజకీయ పార్టీలకు వర్తించే నిర్ణయాలను ప్రభుత్వం తీసుకుంటుందని గట్టిగా చెప్పగలను' అని చిదంబరం అన్నారు.కరూర్ తొక్కసలాట మృతుల్లో 18 మంది మహిళలు, 13 మంది పురుషులు, ఐదుగురు యువతులు, ఐదుగురు యువకులు ఉన్నారు. మృతుల్లో కరూర్ జిల్లాకు చెందిన వారితో పాటు ఈరోడ్, తిరుపూరు, దిండిగల్ జిల్లాల నుంచి ఇద్దరేసి చొప్పున, సేలం జిల్లాకు చెందిన ఒకరు ఉన్నారు. మృతుల కుటుంబాలకు టీవీకే చీఫ్ విజయ్ రూ.20 లక్షలు చొప్పన ఎక్స్‌గ్రేషియా ప్రకటిం చారు. క్షతగాత్రులకు రూ.2 లక్షలు ఇస్తామన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పన పీఎం జాతీయ సహాయనిధి నుంచి సాయం ప్రకటిం చారు. క్షతగాత్రులకు రూ.50,000 ఇవ్వనున్నారు. తమిళనాడు ప్రభుత్వం సైతం మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పు న, క్షతగాత్రులకు రూ.లక్ష చొప్పున పరిహారం ప్రకటించింది.



# ఈసీ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

కేరళ: ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ ను వ్యతిరేకిస్తూ చేసింది. కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్న క్రమంలో.. ఆ రాష్ట్రంలోని అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ , ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కలిసి అందుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం చేశాయి.ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానానికి ప్రతిపక్ష కూటమి మద్దతు తెలిపింది. దాంతో తీర్మానం ఏకగ్రీవంగా సభ ఆమోదం పొందింది. ఈ సందర్భంగా తీర్మానంలో సవరణల కోసం ఎమ్మెల్యే షంసుద్దీన్ చేసిన రెండు ప్రతిపాదనలకు సీఎం అంగీకారం తెలిపారు. మిగతా సవరణల ప్రతిపాదనలను స్పీకర్ తోసిపుచ్చారు.ఎన్నికల జాబితాలో 'ప్రత్యేక అత్యవసర సవరణ' అనేది దేశంలో 'నేషనల్ పాపులర్ రిజిస్టర్ అమలుకు వెనుక ద్వారం లాంటిదని తీర్మానంలో పేర్కొన్నారు. కాగా కేరళ, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడ్డాయని, ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అధికార బీజేపీకి లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేస్తోందని దేశంలోని విపక్ష పార్టీల నేతలు విమర్శిస్తున్నారు.



# కేంద్రంతో చర్చలు లేవు లెహ్ ఎపెక్స్ బాడీ సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ: లద్దాఖ్‌లో తిరిగి శాంతియుత పరిస్థితులు నెలకొనేంత వరకూ హోం మంత్రిత్వ శాఖ ఉన్నత స్థాయి కమిటీతో ఎలాంటి చర్చలు జరిపే ప్రసక్తే లేదని లెహ్ అపెక్స్ బాడీ (ఎల్ఏబీ) సోమవారంనాడు ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం ఎల్ఏబీకి చెందిన సభ్యులతో సహా లద్దాఖ్ ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వం మధ్య అక్టోబర్ 6న చర్చలు జరగాల్సి ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'శాంతి లేకుండా చర్చలు సాధ్యం కాదు' అని ఎల్ఏబీ ప్రకటించింది.లేహ్‌లో సోమవారంనాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లెహ్ అపెక్స్ బాడీ చైర్మన్ తుప్‌స్తాన్ ఛెవాంగ్ మాట్లాడారు. లద్దాఖ్‌లో నెలకొన్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని అక్కడ శాంతియుత పరిస్థితి నెలకొనేంత వరకూ ఎలాంటి చర్చల్లోనూ పాల్గొనరాదని తామంతా ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. లద్దాఖ్‌లోని వాతావరణం భయాలు, ఆవేదన, ఆగ్రహంతో నిండి ఉన్నాయని, వీటిని కేంద్రం హోం శాఖ, యూటీ యంత్రాంగం పరిష్కరించాలని కోరారు.లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించి రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చోటు కల్పించాలనే డిమాండ్‌పై లెహ్ ఎపెక్స్ బాడీ సెప్టెంబర్ 24న షట్‌డౌన్ పిలుపు ఇచ్చింది. ఈ సందర్భంగా ఆందోళనకారులకు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఘర్షణల్లో నలుగురు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఆందోళనలకు ప్రధాన కారకుడిగా పేర్కొంటూ పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను జాతీయ భద్రతా చట్టం కింద అరెస్టు చేశారు.కాగా, లద్దాఖ్ ప్రజల డిమాండ్లపై నాలుగు నెలలుగా చర్చలు స్తంభించగా, అక్టోబర్ 6న చర్చలకు ఎల్ఏబీ, కార్గిల్ డెమోక్రాటిక్ అలయెన్స్ (కేడీఏ)ను కేంద్రం ఆహ్వానించింది. చర్చలకు ముందే లేహ్‌లో తాజా హింసాకాండ చెలరేగింది. దీనిపై తుప్‌స్తాన్ ఛెవాంగ్ మాట్లాడుతూ, 70 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం కేంద్రం లద్దాఖ్‌కు 2019 ఆగస్టులో కేంద్ర పాలిత ప్రాంతం (లెజిస్లేచర్ లేకుండా) హోదా మంజూరు చేసిందనీ, అయితే అది తాము ఆశించినట్టుగానూ, న్యాయబద్ధంగానూ లేదని చెప్పారు. 370వ అధికరణ, 35ఎ అధికరణ కింద తమకు లభించిన రక్షణలకు, ప్రజాస్వామ్యానికి గండి పడిందని, దీంతో తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం తాజా ఆందోళనలకు దిగాల్సి వచ్చిందని తెలిపారు. తొలుత తమ హక్కులను పరిరక్షిస్తామని హామీ ఇచ్చినప్పటికీ తమ డిమాండ్లపై ఐదేళ్లుగా చర్చలు నడుస్తూనే ఉన్నాయన్నారు. శాంతియుతంగానే తాము ఆందోళనలు చేస్తున్నామని, అయితే సెప్టెంబర్ 24న ఎవరూ ఊహించని విధంగా సీఆర్‌పీఎఫ్ తీవ్ర బలప్రయోగంతో తమ ప్రజలను పొట్టనపెట్టుకుందని, పలువురిని గాయపరించిందని అన్నారు. దీంతో లద్దాఖ్ ప్రజల్లో ఆగ్రహం, తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని చెప్పారు..





# కన్సల్టెంట్‌గా పనిచేశా రూ.241 కోట్లు సంపాదించా

పాట్నా: ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయ నాయకుడిగా మారిన ప్రశాంత్ కిషోర్‌కు చెందిన జన్ సురాజ్ నిధుల గురించి బీజేపీ ఎంపీ సంజయ్ జైస్వాల్ ప్రశ్నించారు. షెల్ కంపెనీల ద్వారా ఆయన కోట్లు సేకరించారని ఆరోపించారు. 'నష్టాల్లో నడుస్తున్న కంపెనీలు ప్రశాంత్ కిషోర్‌కు మాత్రమే కోట్ల రూపాయలు ఎందుకు ఇస్తాయి? కాంగ్రెస్ పాలనలో (కేంద్రంలో) ప్రతి గ్రామస్తుడికి 'స్కామ్' అనే పదం తెలిసినట్లే, ప్రశాంత్ కిషోర్ ద్వారా రౌండ్-ట్రిప్పింగ్ అంటే ఏమిటో అందరికీ తెలుస్తుంది' అని అన్నారు.కాగా, ప్రశాంత్ కిషోర్ దీనిపై స్పందించారు. పార్టీ నిధులు పారదర్శకంగా, క్లీన్‌గా ఉన్నాయని తెలిపారు. పలు సంస్థలకు తాను కన్సల్టెంట్‌గా పనిచేసి మూడేళ్లలో రూ. 241 కోట్లు సంపాదించినట్లు తెలిపారు. 'నేను రూ.31 కోట్లు జీఎస్టీగా, రూ.20 కోట్లు ఆదాయపు పన్నుగా చెల్లించా. రూ. 98 కోట్లు చెక్ చెల్లింపు ద్వారా జన్ సురాజ్‌కు విరాళంగా ఇచ్చా' అని అన్నారు. పార్టీ ఖాతాలకు చెల్లింపులన్నీ చెక్కుల ద్వారా జరిగాయని తెలిపారు. ఇతర వనరుల నుంచి కూడా విరాళాలు అందినట్లు చెప్పారు. నిధుల సేకరణలో ఎలాంటి అవకతవకలు జరుగలేదని అన్నారు.మరోవైపు సొంత రాష్ట్రమైన బీహార్‌ను మార్చాలన్న లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చినట్లు ప్రశాంత్ కిషోర్ తెలిపారు. 'నేను డబ్బు సంపాదించడానికి బీహార్ రాలేదు. నా దగ్గర ఉన్న ప్రతి రూపాయి ప్రభుత్వ పర్యవేక్షణలో ఉన్నది. ఈ వ్యవస్థ మారే వరకు పదేళ్ల పాటు నేను బీహార్‌లోనే ఉంటా' అని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తన పార్టీ పోటీ చేస్తుందని ఇప్పటికే ఆయన స్పష్టం చేశారు.



# పాక్ ప్రధానికి ఊహించని షాక్ పీఓకేలో తిరగబడ్డ ప్రజలు

పాక్: పాక్‌ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు ఊహించని షాక్ తగిలింది. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే)లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు నిరసనలు చేపట్టారు. ఆవామీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. సోమవారం వందలాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రధాని షరీఫ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీలు చేపట్టారు. ముజఫరాబాద్, రావల్‌కోట్‌తో పాటు పలు ప్రాంతాల్లో స్కూళ్లు, షాపులు, ఇతర వ్యాపారాలు మూతపడ్డాయి. ప్రజలు స్వచ్ఛంధంగా బంద్‌కు పూనుకున్నారు.వీలైనంత త్వరగా నిర్మాణాత్మక సంస్కరణలు తీసుకురావాలని షరీఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఎలక్ట్రిసిటీ టారీఫ్‌లు తగ్గించాలని, నిత్యావసర వస్తువులపై సబ్సిడీ ఇవ్వాలని అడుగుతున్నారు. కాశ్మీర్ శరణార్థులకు కేటాయించిన 12 అసెంబ్లీ స్థానాలను కూడా తీసేయాలని పట్టుబడుతున్నారు. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎన్నికల హామీలను వీలైనంత త్వరగా నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక, నిరసనల నేపథ్యంలో షరీఫ్ ప్రభుత్వం అలెర్ట్ అయింది. పరిస్థితులు చెయ్యి దాటిపోకుండా ఉండటానికి చర్యలు మొదలెట్టింది.పీఓకేలోని పలు ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ సేవలను నిలిపివేసింది. పెద్ద ఎత్తున భద్రతా దళాలను రంగంలోకి దించింది. పంజాబ్ నుంచి వేల మంది సైనికులు పీఓకేకు వెళ్లారు. శనివారం, ఆదివారం ప్రముఖ సిటీలకు వెళ్లే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను ఆర్మీ మూసివేసింది. ఏపీసీ కీలక నేత షౌకత్ నవాజ్ మిర్ మాట్లాడుతూ.. 'మేము ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయటం లేదు. గత 70 ఏళ్లుగా మాకు అందకుండా పోతున్న ప్రాథమిక హక్కుల కోసం పోరాటం చేస్తున్నాం' అని అన్నారు. ఇక, ఏపీసీ నాయకులు, ప్రభుత్వానికి మధ్య చర్చలు జరుగుతున్నాయి. కానీ, చర్చలు మాత్రం ఓ కొలిక్కి లేదు.



చర్చ
తెలుగు దిన పత్రిక
మంగళవారం, సెప్టెంబర్ 30, 2025



## బీసీసీఐ కొత్త ప్రెసిడెంట్‌గా మిథున్ మన్హాస్



భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుఅధ్యక్షుడిగా.. ఢిల్లీ మాజీ కెప్టెన్, డొమెస్టిక్ క్రికెట్ గ్రేట్ మిథున్ మన్హాస్ నియమితులయ్యాడు. ముంబైలోని కార్యాలయంలో జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో.. మిథున్ మన్హాస్‌ను ఏకగ్రీవంగా ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ శుక్లా, కార్యదర్శిగా దేవజిత్ సైకియా, సంయుక్త కార్యదర్శిగా ప్రభ్‌తేజ్ సింగ్ భాటియా, కోశాధికారిగా రఘురామ్ భట్ ఎన్నికైనట్లు వెల్లడించాయి. ఒక్కటే నామినేషన్ దాఖలు కావడంతో 45 ఏళ్ల మిథున్ మన్హాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఇటీవల 70వ వసంతంలోకి అడుగు పెట్టడంతో రోజర్ బిన్నీ.. బీసీసీఐ అధ్యక్ష పదవికి ఆగస్టులో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో మిథున్ మన్హాస్ బీసీసీఐ అధ్యక్షుడిగా పని చేయనున్నాడు. 1979 అక్టోబర్ 12న జమ్మూ కశ్మీర్‌లో జన్మించారు మిథున్ మన్హాస్.. టీమ్‌ఇండియా తరుపున అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అయినప్పటికి దేశవాళీ క్రికెట్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. సుదీర్ఘ దేశవాళీ కెరీర్‌లో 157 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లు, 130 లిస్ట్-ఎ మ్యాచ్‌లతో పాటు 55 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం మన్హాస్‌కు ఉంది. మన్హాస్ ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో 1714 పరుగులు సాధించాడు, వాటిలో 27 సెంచరీలు ఉన్నాయి, వీటిలో 4126 పరుగులు ఉన్నాయి.అయితే భారత్ జట్టు తరపున ఒక్క మ్యాచ్ కూడా ఆడని మిథున్ మన్హాస్‌కి.. ఢిల్లీ క్రికెట్ వర్గాల్లో తెలివైన, చాకచక్యంగా వ్యవహరించే వ్యక్తిగా పేరుంది. క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాక మిథున్ జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌ను చక్కదిద్దేందుకు పరిపాలనా బాధ్యతలు చేపట్టాడు. ఇక మన్హాస్‌కు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ తన ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు.




## ట్రోఫీని తిరస్కరించిన భారత ఆటగాళ్లు

ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ పాకిస్థాన్‌పై అద్భుత విజయం సాధించింది. కానీ ఆ తర్వాత జరిగిన పరిణామాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ అయిన మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీ తీసుకోవడానికి భారత ఆటగాళ్లు నిరాకరించారు. ట్రోఫీ, మెడల్స్ తీసుకోకుండానే ఆటగాళ్లు డగౌట్‌కు వెళ్లిపోయారు. భారత్ ట్రోఫీని తిరస్కరించినట్లు ప్రెసెంటేటర్ ప్రకటించారు. దీంతో గ్రౌండ్‌లో ఉన్న ట్రోఫీని వెనక్కి తీసుకెళ్లారు. టీమిండియా ఆటగాళ్లు ట్రోఫీ లేకుండానే సంబరాలు చేసుకున్నారు. ఈ ఊహించని సంఘటనతో దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. భారత జట్టు ఈ విజయంతో 21 కోట్ల రూపాయల ప్రైజ్‌మనీ గెలుచుకుంది. భారత జట్టు ట్రోఫీ తీసుకోవడానికి నిరాకరించడంతో బహుమతి ప్రదానోత్సవం ఆలస్యమైంది. అదే సమయంలో పాకిస్థాన్ ఆటగాళు కూడా తమ డ్రెస్సింగ్ రూమ్‌లోనే ఉండిపోవడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. ఇరు దేశాల మధ్య ఉన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సంఘటన జరిగింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత జరిగిన ఈ టోర్నమెంట్‌లో.. మొదటి నుంచి వాతావరణం వేడిగా ఉంది. అంతకుముందు జరగాల్సిన ట్రోఫీ ఫోటో షూట్‌కు కూడా భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిరాకరించారు. టోర్నమెంట్‌లో లీగ్, సూపర్ ఫోర్ మ్యాచ్‌లలో ఇరు జట్ల ఆటగాళ్లు షేక్ హ్యాండ్ కూడా ఇచ్చుకోలేదు.ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. భారత్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించి తొమ్మిదోసారి ఆసియా కప్ గెలుచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్.. 13 ఓవర్లలో 113/1 స్కోరుతో బలంగా కనిపించింది. కానీ భారత స్పిన్నర్లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో.. పాకిస్థాన్ కేవలం 33 పరుగులలో 9 వికెట్లు కోల్పోయి 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌట్ అయింది. కుల్దీప్ యాదవ్ ఒకే ఓవర్లో మూడు వికెట్లతో సహా మొత్తం నాలుగు వికెట్లు తీసి పాకిస్థాన్‌ను కుప్పకూల్చాడు. బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి ఒక్కొక్కరు రెండు వికెట్లు తీశారు.భారత్ 147 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ షురూ చేసింది. కానీ 20 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ సమయంలో తిలక్ వర్మ అద్భుతంగా ఆడి 51 బంతుల్లో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. సంజూ శాంసన్, శివమ్ దూబేతో కలిసి ముఖ్యమైన భాగస్వామ్యాలు నెలకొల్పి జట్టును విజయం వైపు నడిపించాడు. చివర్లో రింకూ సింగ్ బౌండరీతో ఒక బంతి మిగిలి ఉండగానే భారత్‌కు అద్భుతమైన విజయాన్ని అందించాడు.

## ఫీజును ఇండియన్ ఆర్మీకి ఇచ్చిన సూర్యా

ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ 5 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది. ఫైనల్ గెలిచిన తర్వాత, పాకిస్తాన్ మంత్రి చేతుల మీదుగా ఆసియా కప్ ట్రోఫీని స్వీకరించడానికి టీం ఇండియా నిరాకరించింది. దీని తర్వాత, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నుంచ ఒక ప్రకటన వెలువడింది, దీనిలో నిజమైన ఆసియా కప్ ట్రోఫీ ఎవరి వద్ద ఉందో ఆయన వెల్లడించారు. మ్యాచ్ జెంటేషన్ తర్వాత, టీం ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అభిషేక్ శర్మతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు, అక్కడ వారు అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చారు.భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ట్రోఫీని అంగీకరించకపోవడం గురించి మాట్లాడుతూ, "నేను క్రికెట్ ఆడటం ప్రారంభించినప్పటి నుంచి, ఒక ఛాంపియన్ జట్టు ట్రోఫీని తిరస్కరించడం నేను ఎప్పుడూ చూడలేదు. మాకు అలా చేయడం చాలా కష్టం, సులభం కాదు. మేం వరుసగా మంచి మ్యాచ్‌లను గెలిచాం మరియు మేము ఈ ట్రోఫీకి అర్హులం. నేను ఎక్కువ చెప్పనవసరం లేదు, ఎందుకంటే మేం టోర్నమెంట్‌ను అద్భుతంగా ముగించాము."ఆసియా కప్ ట్రోఫీ గురించి సూర్యకుమార్ యాదవ్ ఇలా అన్నాడు, "నాకు, ట్రోఫీ నా డ్రెస్సింగ్ రూమ్‌లో ఉంది. నా జట్టులోని 14 మంది ఆటగాళ్లు, సహాయక సిబ్బంది నా వద్ద ఉన్న నిజమైన ట్రోఫీ. నాకు, నిజమైన ట్రోఫీ ఆసియా కప్ ప్రారంభం నుంచి మాకు మద్దతు ఇచ్చిన వ్యక్తులే. మేము ఎప్పటికీ నాతో నిలిచి ఉండే మంచి




జ్ఞాపకాలతో ఇక్కడి నుంచి బయలుదేరుతున్నాము." గెలిచిన తర్వాత, పెద్ద తెరపై ఇలా రాశారని సూర్యకుమార్ యాదవ్ అన్నారు: "భారతదేశం, 2025 ఆసియా కప్ ఛాంపియన్లు, మీరు దాని కోసమే ఆడుతున్నారు." అని రాశారని ఆటగాళ్లందరూ దీనికి అంగీకరిస్తారని భావించాడు. అభిషేక్ శర్మ దానికి తల ఊపాడు. విజేత ఎవరని అక్కడే ఉన్న పాకిస్తాన్ మీడియాప్రతినిధిని అడిగాడు సూర్య, అతను కూడా మీరే అని చెప్పాడు. దీనికి సూర్య నవ్వుతూ స్పందిస్తూ "చూడండి, అతను అవును అని కూడా చెప్పాడు" అని అన్నాడు. ఒక పాకిస్తాన్ జర్నలిస్ట్ సూర్యను టీం ఇండియా ప్రవర్తన గురించి ప్రశ్నించాడు, భారతదేశం పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదని లేదా సల్మాన్ అలీ అఘాతో ఫోటోషూట్ చేయలేదని పేర్కొన్నాడు. పాకిస్తాన్ జర్నలిస్ట్ ప్రశ్నకు సూర్య రోహిత్ శైలిలో స్పందించాడు.మ్యాచ్ తర్వాత ఒక పాకిస్తాన్ జర్నలిస్ట్ సూర్యకుమార్ యాదవ్‌ను ఇలా అడిగాడు, "ఈ టోర్నమెంట్ అంతటా మీరు పాకిస్తాన్ జట్టుతో ప్రవర్తించిన విధంగా, మీరు కరచాలనం చేయలేదు, ట్రోఫీ కోసం ఫోటోషూట్ చేయలేదు, అప్పుడు మీరు విలేకరుల సమావేశం నిర్వహించారు, క్రికెట్‌లోకి రాజకీయాలను తీసుకువచ్చిన మొదటి కెప్టెన్ మీరేనని మీరు అనుకుంటున్నారా" సూర్యకుమార్ యాదవ్ మొదట "నువ్వు మాట్లాడాలనుకుంటున్నావా లేదా" అని అడిగాడు. తర్వాత, నవ్వుతూ, ఒక మీమ్ వీడియో శైలిలో, "నువ్వు కోపంగా ఉన్నావా నాకు ఆ ప్రశ్న కూడా అర్థం కాలేదు" అని అన్నాడు. సూర్య స్పందన అక్కడున్న వారందరినీ నవ్వించింది.ఇంతలో, ఒక జర్నలిస్ట్, "మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీని స్వీకరించబోమని %ూజజ%కి %దీజజ×% ఇమెయిల్ పంపింది. ఇది అధికారిక నిర్ణయమా లేక మీ వ్యక్తిగత నిర్ణయమా" అని అడిగాడు. సూర్య, "మీరు ఏ ఇమెయిల్ గురించి ప్రస్తావిస్తున్నారో నాకు తెలియదు, కానీ ఈ నిర్ణయం మైదానంలోనే తీసుకున్నాం. మీరు ఎప్పుడు గెలుస్తారు, చాలా బాగా ఆడినప్పుడే కదా, టోర్నీ మొత్తం బాగా ఆడాం మేం ట్రోఫీకి అర్హులం కాదా." అప్పుడు జర్నలిస్ట్ అవును అని అన్నాడు, దానికి సూర్య, "మీరు ఇప్పటికే దానికి సమాధానం ఇచ్చారు" అని బదులిచ్చారు."నేను క్రికెట్ ఆడుతున్నప్పటి నుంచి, ఛాంపియన్ జట్టుకు ట్రోఫీ ఇవ్వకపోవడం నేను మొదటిసారి చూశాను. మేము చాలా కష్టపడి ఈ టోర్నమెంట్‌ను గెలుచుకున్నాము.

## రౌఫ్‌పై ఆ దేశ మాజీ క్రికెటర్ వసీమ్ అక్రమ్ విమర్శలు



పాకిస్థాన్ పేసర్ హరిస్ రౌఫ్‌పై ఆ దేశ మాజీ క్రికెటర్ వసీమ్ అక్రమ్ విమర్శలు గుప్పించాడు. అతని కారణంగానే ఆసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్ ఓటమిపాలైందని చెప్పాడు. అతను కాస్త కట్టడిగా బౌలింగ్ చేసుంటే భారత్‌పై పాకిస్థాన్ గెలిచేదని అభిప్రాయపడ్డాడు. ఆదివారం జరిగిన ఆసియా కప్ 2025 ఫైనల్లో టీమిండియా 5 వికెట్ల తేడాతో పాకిస్థాన్ ఓడించిన సంగతి తెలిసిందే. ఒకే ఎడిషన్‌లో పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించి టీమిండియా ఛాంపియన్‌గా నిలిచింది. ఓటమెరుగని జట్టుగా 9వసారి ఆసియా కప్ విజేతగా నిలిచింది.ఈ మ్యాచ్‌లో హరిస్ రౌఫ్ 3.4 ఓవర్లు బౌలింగ్ చేసి 50 పరుగులు సమర్పించుకున్నాడు. కనీసం ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. మిగతా బౌలర్లంతా కలిపి 100 పరుగులిస్తే.. అతనొక్కడే 50 రన్స్ ఇచ్చుకున్నాడు. అతని వైఫల్యమే పాకిస్థాన్ కొంపముంచింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన వసీమ్ అక్రమ్.. హరిస్ రౌఫ్‌కు పలు ఘాటైన సూచనలు చేశాడు. రెడ్ బాల్ క్రికెట్ ఆడాలని, లేకుంటే ఆట నుంచి తప్పుకోవాలని హితవు పలికాడు. దురదృష్టవశాత్తూ హరిస్ రౌఫ్ బౌలర్‌గా రన్‌మెషీన్ అయ్యాడు. ముఖ్యంగా భారత్‌తో మ్యాచ్ అనగానే ధారళంగా పరుగులు ఇచ్చుకుంటున్నాడు. నేను ఒక్కడినే అతన్ని విమర్శించడం లేదు. దేశం మొత్తం అతన్ని తిట్టని తిట్లు తిడుతోంది. అతను టెస్ట్ ఫార్మాట్ ఆడటం లేదు. ఆటలోనూ మెరుగవ్వడం లేదు. కనీసం నాలుగు, ఐదు ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లైనా ఆడాలి. రెడ్ బాల్ క్రికెట్ ఆడనప్పుడూ జట్టులో కొనసాగకూడదు. పీసీబీ కూడా ఈ విషయంలో కఠినంగా ఉండాలి. రెడ్ బాల్ క్రికెట్ ఆడని ఆటగాళ్లను జట్టు నుంచి తీసేయాలి.'అని వసీమ్ అక్రమ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. అతని వ్యాఖ్యలతో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ వకార్ యూనిస్ సైతం ఏకీభవించాడు. సల్మాన్ అలీ అఘా కెప్టెన్సీ కూడా సరిగా లేదని వసీమ్ అక్రమ్ చురకలంటించాడు. అతని అనాలోచిత నిర్ణయాలు కూడా ఓటమికి కారణమయ్యాయని చెప్పాడు.హరిస్ రౌఫ్ 15వ ఓవర్‌లో 17 పరుగులు ఇచ్చుకోవడం ఫైనల్ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. 18వ ఓవర్‌లో 13 పరుగులు ఇచ్చిన రౌఫ్.. ఆఖరి ఓవర్‌లో4 బంతుల్లో 12 పరుగులు ఇచ్చుకున్నాడు. 2022 టీ20 ప్రపంచకప్‌లోనూ హరిస్ రౌఫ్ బౌలింగ్‌లోనే కోహ్లీ సిక్స్‌లు బాది చిరస్మరణీయ విజయాన్నందించాడు. అతని బౌలింగ్‌లో కోహ్లీ కొట్టిన సిక్స్‌లు ఆ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచాయి.

## అత్యంత ఒడిదుడుకులతో సాగిన తిలక్ వర్మ కెరీర్

నంబూరి ఠాకూర్ తిలక్ వర్మ.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మారుమోగుతున్న పేరు. పహల్గాం ఉగ్రదాడిలో భారతీయ వనితల తిలకాన్ని పాక్ ఉగ్రమూక తుడిచేస్తే..ఆసియా కప్ 2025 టోర్నీ ఫైనల్లో అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో ఈ తెలుగు తేజం భారత్‌కు విజయ తిలకాన్ని దిద్దాడు. అయితే ఈ మ్యాచ్ తర్వాత సోషల్ మీడియా వేదికగా ఓ మాట బాగా వైరల్ అయ్యింది.పాకిస్థాన్ జట్టు అభిషేక్ శర్మ కోసం బాగా ప్రిపేర్ అయ్యి ఔట్ చేస్తే.. ఔటాఫ్ సిలబస్‌లా తిలక్ వర్మ దూసుకొచ్చి విజయాన్ని అందించాడు. పాక్ మాజీ క్రికెటర్లు సైతం అభిషేక్ శర్మను ఔట్ చేస్తే మ్యాచ్ గెలిచినట్లేనని పాక్ ఆటగాళ్లకు నూరిపోసారు. అలానే అభిషేక్ శర్మను ఔట్ చేసిన అనంతరం పాకిస్థాన్ సంబరాలు చేసుకుంది. కానీ తిలక్ వర్మ మాత్రం చివరి వరకు నిలబడి.. పాక్ ఆశలను గల్లంతు చేశాడు.హైదరాబాద్‌కు చెందిన తిలక్ వర్మ దేశవాళీ క్రికెట్‌లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. ఐపీఎల్‌లో గత నాలుగు సీజన్లుగా ముంబై ఇండియన్స్ జట్టుకు ఆడుతున్నాడు. ఈ ఏడాదే ఇంగ్లండ్ కౌంటీల్లోకి అడుగుపెట్టాడు. హాంప్‌షైర్ తరపున బరిలోకి దిగాడు. 2023లో అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేశాడు. అయితే అందరి క్రికెటర్లలానే అతని క్రికెట్ జర్నీ కూడా అంత సాఫీగా ఏమీ సాగలేదు. ఒక లోయర్ మిడిల్ క్లాస్ కుటుంబంలో పుట్టిన తిలక్ వర్మ కెరీర్ అత్యంత ఒడిదుడుకులతో సాగింది.నంబూరి నాగరాజు, గాయత్రి దేవి దంపతులకు ఇద్దరు కుమారులు. అందులో చిన్నవాడే తిలక్ వర్మ. నాగరాజు ఒక సాధారణ ఎలక్ట్రీషియన్. తన కుటుంబ పోషణ కోసం ఎంతో కష్టపడ్డాడు. తిలక్ వర్మకు చిన్నతనం నుంచే క్రికెట్ అంటే ఇష్టం. అందరి కుర్రాళ్లలానే సరదాగా క్రికెట్ ఆడేవాడు. అయితే తన 11వ ఏట టెన్నిస్ బాల్ క్రికెట్ ఆడుతున్న తిలక్ వర్మను సలామ్ బయాష్ అనే క్రికెట్ కోచ్ చూశాడు. 11 ఏళ్ల వయసులోనే అద్భుతంగా ఆడుతున్న తిలక్ వర్మను చూసి ఫిదా అయ్యాడు. అతని ప్రతిభను గుర్తించిన సలామ్ బయాష్ క్రికెటర్‌గా మంచి కెరీర్ ఉంటుందని తండ్రి నంబూరి నాగరాజుకు చెప్పాడు. కానీ తిలక్ వర్మ కోచింగ్ కోసం ఖర్చు చేసే స్థోమత తనకు లేదని ఆయన అన్నాడు. అయితే కోచ్ సలామ్ బయాష్.. ఆ ఖర్చులన్నీ తానే భరిస్తానని చెప్పి నాగరాజును ఒప్పించాడు.సలామ్ కోచ్‌గా పని చేస్తున్న లీగాలా క్రికెట్ అకాడమీలో తిలక్ వర్మను తన సొంత ఖర్చుతో చేర్పించాడు. అంతే కాకుండా తిలక్‌కు అవసరమైన కిట్, ఇతర సామాగ్రితో పాటు రవాణ ఖర్చులను కూడా సలామ్ భరించాడు. తిలక్ వర్మ 11వ ఏట నుంచి సలామ్ బయాష్ అన్నీ తానై చూసుకున్నాడు. తిలక్‌కు ఒక మెంటార్‌లా వ్యవహరించి.. ఒక మంచి బ్యాటర్‌గా తీర్చిదిద్దాడు. కొడుకు బాగా ఆడుతున్నాడనే విషయాన్ని గ్రహించిన నాగరాజు.. అతని కోచింగ్ కోసం మరింత కష్టపడ్డాడు. కొడుకు కావాల్సిన ఇతర అవసరాలను చూసుకున్నాడు. వారిద్దరి నమ్మకాన్ని నిలబెట్టుకున్న తిలక్ వర్మ ఏజ్ క్రికెట్‌లో సత్తా చాటి హైదరాబాద్ రంజీ జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు.తిలక్ ప్రతిభను గుర్తించిన ముంబై ఇండియన్స్ అతన్ని వేలంలో కొనుగోలు చేసింది. అప్పటి నుంచి తిలక్ వర్మ వెనుదిరిగి చూసుకోలేదు. ముంబై జట్టు కారణంగా ఆర్థిక సమస్యలు తొలిగిపోయాయి. ఐపీఎల్‌లో తిలక్ సత్తా చాటడంతో టీమిండియా పిలుపు కూడా దక్కింది. పొట్టి ఫార్మాట్‌లో తనదైన శైలిలో చెలరేగిన తిలక్.. జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. పాకిస్థాన్‌తో ఫైనల్లో తీవ్ర ఒత్తిడిలో బ్యాటింగ్ చేసి చిరస్మరణీయ విజయాన్నందించాడు.



## గేమింగ్ యాప్స్‌పై సినీప్రముఖులను విచారించనున్న ఈడీ

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ దూకుడు ప్రదర్శిస్తోంది. కురాకో దేశంలో నమోదైన వివాదాస్పద ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ వన్ ఎక్స్‌బెట్ ప్రమోషన్లకు సంబంధించి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పలు కోట్ల రూపాయల విలువైన ఆస్తులను అటాచ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నది. పీఎంఎల్‌ఏ చట్టం కింద ఈ చర్యలు చేపట్టబోతున్నట్టు సమాచారం.ఈ కేసులో బాలీవుడ్ సెలబ్రిటీలు, మాజీ క్రికెటర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు , పలువురు ప్రముఖుల పేర్లు ఈడీ రాడార్‌లో ఉన్నాయని తెలుస్తోంది. ప్రమోషన్ల ద్వారా వచ్చిన భారీ మొత్తాన్ని చాలామంది విలాసవంతమైన ఆస్తుల కొనుగోలు కోసం వాడుకున్నారని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఈడీ, వాటిని క్రిమినల్ ఇన్‌కమ్‌గా పరిగణిస్తూ, ఆస్తులపై తాత్కాలికంగా అటాచ్‌మెంట్ ఉత్తర్వులు జారీ చేసే దిశగా పకడ్బందీగా పని చేస్తోంది. ఈడీ దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, ఈ సెలబ్రిటీలకు భారతదేశంతో పాటు యూఏఈ వంటి విదేశాల్లో కూడ స్థిరాస్తులు ఉన్నట్లు గుర్తించారు. ప్రస్తుతం ఈ ఆస్తులపై పూర్తి నివేదిక సిద్ధం చేస్తూ, వాటిని తాత్కాలికంగా అటాచ్ చేయడానికి అవసరమైన ఆమోదం కోసం అథారిటీకి ఆర్డర్ పంపించనున్నట్టు సమాచారం. ఆమోదం లభించిన తర్వాత ప్రత్యేక కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేసి, కోర్టు అనుమతి పొందిన తర్వాత ఆస్తులను శాశ్వతంగా జప్తు చేసే అవకాశముంది. ఈడీ ప్రశ్నించిన సెలబ్రిటీల జాబితాలో పలువురు ప్రముఖులు ఉన్నారు. వీరిలో మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, సురేష్ రైనా, రాబిన్ ఊతప్ప, శిఖర్ ధావన్, నటుడు సోను సూద్,బెంగాలీ నటుడు అంకుష్ హజ్రా,తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి,అలాగే ఉర్వశి రౌతేలా ఉన్నారు. అయితే భారత ప్రభుత్వం ఇటీవల ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధిస్తూ కొత్త చట్టాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. కానీ, నిషేధానికి ముందు దాదాపు 22 కోట్ల మంది భారతీయులు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు కనెక్ట్ అయ్యారని అంచనా. వీరిలో సగం మంది యాక్టివ్ యూజర్లు కావడం ఆశ్చర్యకరం.ఇప్పటికే విచారణలు ప్రారంభించడంతో పాటు ఆస్తుల జప్తు ప్రక్రియ కూడా ప్రారంభమైన నేపథ్యంలో, పలువురు సెలబ్రిటీలు తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని సమాచారం.

# రాజాసాబ్ ట్రైలర్ టాక్..

## తాత మాయాజాలంలో ప్రభాస్ అల్లరి!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మొన్నటివరకు చేసిన సినిమాలు ఒక లెక్క ఇప్పుడు రాబోయే సినిమా మరొక లెక్క అనేలా తన లైనప్ ను సెట్ చేసుకుంటున్నాడు. ఇక మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ది రాజాసాబ్ హారర్ కామెడీ డ్రామాగా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ట్రైలర్ పై ముందునుంచి అంచనాలు గట్టిగానే పెంచారు. ఇక రిలీజ్ అవ్వగానే సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. రొమాంటిక్ కామెడీతో పాటు హారర్ టచ్ కూడా కలిపి చూపించడం ఈ ట్రైలర్ ను స్పెషల్‌గా నిలిపింది. ప్రభాస్ లుక్, స్టైల్, డైలాగ్ డెలివరీ కాస్త కొత్తగానే ఉన్నాయి. డార్లింగ్ ను కామెడీ యాంగిల్ లో చూసి చాలా కాలమైంది. ఇక ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ లాంటి హీరోయిన్స్ అందరూ స్క్రీన్ లో ఫ్రెష్ వైబ్ ఇచ్చారు. ఇక మహల్ కు సంబంధించిన రహస్యాలు దెయ్యం తాత గెటప్ లో సంజయ్ దత్ భయపెట్టనున్నట్లు తెలుస్తోంది. హారర్ కామెడీలో మంచి పట్టున్న మారుతి ఆ రూట్లో స్ట్రాంగ్ ఎంటర్టైన్మెంట్ ప్లాన్ చేసినట్లుగా అర్థమవుతుంది. ఇక ముగ్గురు భామల మధ్య రొమాంటిక్ డోస్ తో పాటు పలు మాస్ అప్పీల్స్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఎమోషనల్ గా బామ్మ సెంటిమెంటును కూడా జత చేసినట్లు అర్థమవుతుంది. సినిమాలో ప్రధానంగా గ్రాఫిక్స్ బాగా ఇన్నట్లు హైలెట్ చేశారు. పొగ నుంచి వచ్చే దెయ్యాలు, వికృత రూపం, మొసలి అలాగే పెద్ద బల్లులు ఇలా గట్టిగానే విజువల్స్ ను చూపించనున్నట్లు అర్థమవుతుంది. ఇక ఈ గ్రాఫిక్స్ పై ఆడియెన్స్ రెస్పాన్స్ ఎలా ఉంటుందో చూడాలి. చివరలో తలకిందులుగా మహల్ లో రాజాసాబ్ గెటప్ లో ప్రభాస్ రోల్ డిఫరెంట్ గా ఉంది. ఆ క్యారెక్టర్ కూడా ఫోకస్ అయ్యేలా ఉంది. ప్రత్యేకంగా సాంగ్స్, హారర్ ఎలిమెంట్స్ మిక్స్ కావడంతో ట్రైలర్ ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజీలా కనిపిస్తోంది. మొత్తానికి ది రాజాసాబ్ ట్రైలర్ ప్రభాస్ కెరీర్ లో కొత్తగా ప్రయత్నించిన ఎంటర్‌టైన్‌మెంట్ జానర్ ను చూపించింది. కామెడీ, రొమాన్స్, హారర్ అన్నీ కలిపిన ఈ సినిమా ట్రైలర్ పై ఆడియెన్స్ రెస్పాన్స్ ఎలా ఉంటుందో చూడాలి. సినిమాను 2026 జనవరి 9న రిలీజ్ చేయనున్నట్లు ట్రైలర్ తో అఫీషియల్ గా మరో క్లారిటీ ఇచ్చేశారు. ఆ టైమ్ లో కంటెంట్ కాస్త క్లిక్కయినా కలెక్షన్స్ కు తిరుగుండదు. మరి మారుతి మ్యాజిక్ ఎంతవరకు క్లిక్కవుతుందో చూడాలి.






## నేచురల్స్ లుక్స్‌లో డింపుల్‌హాయతి

అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది. డింపుల్ హయాతి 2017లో 'గల్ఫ్' సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన 'గద్దలకొండ గణేష్' సినిమాలో 'జర్ర జర్ర ' పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్ తో ఆకట్టుకుంది. చివరిగా రామబాణం అనే సినిమాలో కనిపించింది. కానీ ఈ సినిమా కూడా హిట్ అవ్వలేదు. ఇక ఇప్పుడు యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి నటిస్తుంది డింపుల్. బోగి అనే టైటిల్ తో తెరకెక్కుతున్న సినిమాలో డింపుల్ హీరోయిన్ గా ఎంపికైంది. ఇటీవలే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ సినిమా పై డింపుల్ ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో ఈ ముద్దుగుమ్మ మంచి విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మరి ఈ చిన్నదానికి హిట్ అందుతుందేమో చూడాలి.

## క్యూట్ ఫొటోలు షేర్ చేసిన రీతూ వర్మ

తెలుగమ్మాయి రీతూ వర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ ఇప్పుడు హీరోయిన్‌గా మారిన సినిమాలు చేస్తోంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ వరుసగా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించింది ఈ భామ. ఆతర్వాత సినిమాల్లోకి వచ్చింది. ఎన్టీఆర్ హీరోగా నటించిన బాద్షా సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా హీరోయిన్ చెల్లి పాత్రలో మెరిసింది. ఆ తర్వాత కొంత గ్యాప్ ఇచ్చింది. ఇక హీరోయిన్ గా మారి తొలి సినిమాతోనే ఆకట్టుకుంది. 2013లో ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాలో హీరోయిన్ గా చేసింది రీతూ వర్మ. ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోకపోయినా.. ఈ చిన్నది తన నటనతో మెప్పించింది. ఆతర్వాత నా రాకుమారుడు, ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాల్లో హీరోయిన్ గా చేసి ఆకట్టుకుంది. ఇక 2016లో వచ్చిన పెళ్ళిచూపులు సినిమా ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. నిన్నిలా నిన్నిలా, టక్ జగదీష్, ఒకే ఒక జీవితం, కణం, ఆకాశం, మార్క్ ఆంటోని సినిమాలు చేసింది. ఈ భామ నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాల ఎంచుకుంటూ రాణిస్తుంది. ఇటీవలే శ్రీవిష్ణుతో స్వాగ్ , సందీప్ కిషన్ తో మజాకా సినిమాలు చేసింది. ఈ రెండు సినిమా అంతగా ఆకట్టుకోకపోయినా యావరేజ్ గా మిగిలాయి. ఇప్పుడు ఈ చిన్నది ఓ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందు రానుంది. దేవిక అండ్ డానీ అనే టైటిల్ తో ఈ వెబ్ సిరీస్ రానుంది. ఈ క్రమంలోనే రీతూ వర్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ ఫోటోలు నెటిజన్స్ ను కట్టిపడేస్తున్నాయి.



## ఓజీ' కలెక్షన్ల సునామీ.. నాలుగు రోజుల్లోనే రూ. 252 కోట్లు!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ నెల 25న విడుదలైన ఈ సినిమా, కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 252 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి సరికొత్త రికార్డులను నెలకొల్పింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ సోషల్ మీడియా వేదికగా ఓ ప్రత్యేక పోస్టర్‌తో అధికారికంగా ప్రకటించింది.ఈ చిత్రానికి తొలిరోజే అద్భుతమైన స్పందన లభించింది. విడుదలైన మొదటి రోజే ఏకంగా రూ. 154 కోట్లకు పైగా వసూళ్లు సాధించడం విశేషం. ఈ భారీ ఓపెనింగ్‌తో, మొదటి రోజు అత్యధిక వసూళ్లు సాధించిన టాప్-10 భారతీయ చిత్రాల జాబితాలో 'ఓజీ' చోటు దక్కించుకుంది. నాలుగు రోజుల్లోనే రూ. 200 కోట్ల క్లబ్‌లో చేరి పవన్ కల్యాణ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది.సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామాలో పవన్ కల్యాణ్ 'ఓజాస్ గంభీర' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు.



## తండ్రి అడుగుజాడల్లో అజిత్ కుమారుడు

తన విజయాల వెనుక భార్య షాలిని హస్తం ఎంతో ఉందని చెబుతూ ప్రముఖ తమిళ నటుడు అజిత్ కుమార్ తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. రీసెంట్‌గా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలను ఎలా బ్యాలెన్స్ చేస్తున్నారన్న విషయంపై స్పందించారు. భార్య షాలిని సహకారం లేకపోతే తాను ఇంతదూరం రావడం సాధ్యపడేదికాదని అజిత్ స్పష్టంగా పేర్కొన్నారు. "మేము 2002లో పెళ్లి చేసుకున్నాం. అప్పటిను ంచి ఆమె నాకు బలంగా నిలిచింది. నేను రేసింగ్‌కు తిరిగి వచ్చినప్పుడు కూడా ఆమె నాతోపాటే వచ్చేది. ఇంటి విషయాలు, పిల్లల సంరక్షణ, నా పనులపై దృష్టి అన్నింటినీ సమర్థంగా నిర్వహించేది అని ఆయన అన్నారు. పిల్లలు పుట్టిన తర్వాత షాలిని ఎక్కువగా ఇంటికే పరిమితమైపోయినా, మోటార్ స్పోర్ట్స్ పట్ల ఆసక్తిని మాత్రం కొనసాగిస్తోందని తెలిపారు. తన కుమారుడు గో-కార్టింగ్ ప్రారంభించిన విషయాన్ని వెల్లడించిన అజిత్,



Published by goli sammi reddy, Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: pittala ravinder. RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com